# మన నేషనలిస్ట్ వాయిస్
తెలుగు దిన పత్రిక

RNI : TGTEL/25/A4284

www.manananationalistvoice.com epaper.manananationalistvoice.com

ప్రచురణ: తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ | సంపుటి : 01 | సంచిక : 177 | 25 సోమవారం, మే 2026 | పేజీలు :12 | వెల: రూ. 3/-

హైదరాబాద్, నిజామాబాద్, వరంగల్, కరీంనగర్, రంగారెడ్డి, ఆదిలాబాద్, మెదక్, నల్గొండ, మహబూబ్ నగర్, ఖమ్మం, విజయవాడ, గుంటూరు, అమరావతి, క్రిష్ణ, గోదావరి, కర్నూలు, చిత్తూరు, కడప, ప్రకాశం, శ్రీకాకుళం







## ఇరాన్ అణ్వాయుధాలను కోరుకోవడం లేదు: అధ్యక్షుడు పెజెష్కియాన్


అణ్వాయుధాల కోసం తాము ప్రయత్నించడం లేదన్న ఇరాన్

పశ్చిమాసియాలో అశాంతికి ఇజ్రాయెలే కారణమని ఆరోపణ

ఇరాన్‌తో చర్చల్లో గణనీయమైన పురోగతి ఉందన్న అమెరికా

హర్మూజ్ జలసంధిపై శుభవార్త రావచ్చని సంకేతాలు

దేశ గౌరవంతో రాజీపడబోమని స్పష్టం చేసిన ఇరాన్ అధ్యక్షుడు



ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ ఆదివారం కీలక వ్యాఖ్యలు చేశారు. అణ్వాయుధాలను తాము కోరుకోవడం లేదని, ఈ విషయంలో ప్రపంచానికి హామీ ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని ఆయన స్పష్టం చేశారు.

వివరాలు 2లో

## ప్రొఫెసర్ నాగేశ్వర్ పై కేసులు తక్షణమే ఎత్తివేయండి

### - ఏపీ ప్రభుత్వానికి హరీశ్ రావు విజ్ఞప్తి

జగన్ తో స్నేహంగా ఉండాలని పవన్ కు అమిత్ షా చెప్పారన్న ప్రొఫెసర్ నాగేశ్వర్

ఈ విషయాన్ని పవన్ జనసేన నేతలతో చెప్పారని వెల్లడి

ప్రొఫెసర్ నాగేశ్వర్ వైసీపీ తొత్తు అంటూ జనసైనికుల మండిపాటు

పలు పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదులు.. కేసులు నమోదు



2



12

## ముంబైపై ఘన విజయంతో ప్లే ఆఫ్స్‌కు రాజస్థాన్

### ఢిల్లీ, పంజాబ్, కోల్‌కతా ఇంటికి ..!




**హైదరాబాద్ : మే 23. నేషనలిస్ట్ వాయిస్**

ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదివే విద్యార్థులకు రేవంత్ సర్కార్ తీపి కబురు అందించింది. 2026-27 విద్యా సంవత్సరం నుంచి ప్రీ-ప్రైమరీ నుంచి ఇంటర్ వరకు విద్యార్థులందరికీ ఉదయం పోషకాహారంతో కూడిన అల్పాహారం అందించనుంది. ఈ కొత్త పథకానికి 'తెలంగాణ బ్రేక్‌ఫాస్ట్' అని పేరు పెట్టారు. ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో ఈ పథకం అమలు కానుంది. ఇకపై మధ్యాహ్న భోజనంతో పాటు జూనియర్ కాలేజీల్లో కూడా భోజన సౌకర్యం విస్తరించనున్నారు. విద్యార్థులకు వారంలో మూడు రోజులు పాలు కూడా అందిస్తారు. ఈ పథకం ద్వారా మొత్తం 20 లక్షలకుపైగా విద్యార్థులకు లబ్ధి చేకూరనుంది.

## డిస్కంల ప్రయివేటీకరణకు ఆమోదం!

కేంద్రం ప్రకటించిన ఆర్‌డీఎస్ఎస్‌లోకి 'తెలంగాణ'

రాష్ట్ర మంత్రివర్గం కీలక నిర్ణయం..జూన్ 1 నుంచి రెండో విడత ఇందిరమ్మ ఇండ్ల పథకం

లక్ష ఎల్ఐజీ, ఎమ్ఐజీ గృహ సముదాయాల నిర్మాణం..జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజనం

క్యాబినెట్ వివరాలు వెల్లడించిన మంత్రి పొంగులేటి



**హైదరాబాద్ మే 23. నేషనలిస్ట్ వాయిస్**

విద్యుత్ పంపిణీ సంస్థల (డిస్కంలు) ప్రయివేటీకరణకు మార్గం సుగమమైంది. దీనికోసం కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన విద్యుత్ పంపిణీ సంస్థల పునరుద్ధరణ పథకం (ఆర్‌డీఎస్ఎస్)లో చేరేందుకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఈ పథకంలో చేరడం వల్ల అనేక ఆర్థిక ప్రయోజనాలు ఉంటాయని కేంద్రం ప్రకటించినా, వాటన్నింటి సారాంశం డిస్కంలను ఫ్రాంచైజ్‌లుగా చేసి ప్రయివేటుకు అప్పగించడమే ప్రధాన లక్ష్యం. వీటి అమలు కోసం కేంద్ర ప్రభుత్వం అనేక షరతులు విధించింది. 2017 జనవరి 2న అప్పటి కేసీఆర్ ప్రభుత్వం ఆర్‌డీఎస్ఎస్‌లో చేరుతున్నామని ప్రకటించి కేంద్ర ప్రభుత్వంతో ట్రై పార్టీ ఒప్పందం చేసుకుంది. విద్యుత్ ఉద్యోగ సంఘాలతో పాటు పౌర సమాజం నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైన నేపథ్యంలో ఈ ఒప్పందం అమలును నిలిపివేసింది. ఇప్పుడు దీనికి ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి అధ్యక్షతన శనివారంనాడిక్కడి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో జరిగిన మంత్రివర్గ సమావేశం ఆమోదం తెలిపింది.

వివరాలు 11లో

## కర్ణాటకపై సీఎం విజయ్ చూపు

### బెంగళూరు మున్సిపల్ ఎన్నికల్లో 'టీవీకే' పోటీకి సిద్ధం?

త్వరలో బెంగళూరు మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలు

బెంగళూరులో నివసిస్తున్న లక్షలాది మంది తమిళులు

కర్ణాటకలో జెండా పాతాలనుకుంటున్న విజయ్

**తమిళనాడు మే 23. నేషనలిస్ట్ వాయిస్ .**



తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో ప్రభంజనం సృష్టించి అధికార పగ్గాలు చేపట్టిన నటుడు, తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ ఇప్పుడు పొరుగు రాష్ట్రాలపై దృష్టి సారించినట్లు తెలుస్తోంది. తన పార్టీ టీవీకే విస్తరణలో భాగంగా ఆయన కర్ణాటక రాజకీయాల్లోకి ఎంట్రీ ఇచ్చేందుకు వ్యూహాలు రచిస్తున్నట్లు సమాచారం. ముఖ్యంగా, త్వరలో జరగబోయే బెంగళూరు మున్సిపల్ కార్పొరేషన్ (దీదీపీ) ఎన్నికల్లో పోటీ చేయడం ద్వారా కర్ణాటకలో పార్టీ జెండా పాతాలని విజయ్ గట్టి ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది.



## కోకాపేటలో భారీ అగ్నిప్రమాదం

### ఒక్కసారిగా చెలరేగిన మంటలు

**హైదరాబాద్ మే 23. నేషనలిస్ట్ వాయిస్ .** హైదరాబాద్ నగరంలో భారీ అగ్నిప్రమాదం జరిగింది. ఆదివారం సాయంత్రం కోకాపేటలోని మూవీ టవర్స్ అపార్ట్ మెంట్ లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి.

వివరాలు 2లో

## హర్మూజ్ జలసంధి తెరుస్తాం

### - ఆంక్షలు ఎత్తివేయండి - అమెరికాతో ఇరాన్ డీల్?



- అమెరికా, ఇరాన్ మధ్య 60 రోజుల కాల్పుల విరమణ ఒప్పందానికి చర్చలు
- హర్మూజ్ జలసంధిని తిరిగి తెరిచేందుకు ఇరాన్ సుముఖత
- ఇరాన్ చమురు అమ్మకాలపై ఆంక్షల ఎత్తివేతకు అమెరికా అంగీకారం
- అణు కార్యక్రమంపై ఇరు దేశాల మధ్య కొనసాగుతున్న భిన్నాభిప్రాయాలు
- ఒప్పందంపై త్వరలోనే శుభవార్త ఉండొచ్చన్న అమెరికా విదేశాంగ మంత్రి

"అంతర్జాతీయంగా తీవ్ర ఉద్రిక్తతలకు దారితీసిన అమెరికా, ఇరాన్ మధ్య వివాదానికి తెరపడే సూచనలు కనిపిస్తున్నాయి. ఇరు దేశాలు 60 రోజుల కాల్పుల విరమణ ఒప్పందం కుదుర్చుకోవడానికి దగ్గరగా ఉన్నాయని, దీనికి సంబంధించిన చర్చలు తుది దశకు చేరుకున్నాయని తెలుస్తోంది. ఈ ఒప్పందంలో భాగంగా ఇరాన్ తన చమురును అమ్ముకోవడానికి అనుమతించడం, కీలకమైన హర్మూజ్ జలసంధిని తిరిగి తెరవడం, వివాదాస్పద అణు కార్యక్రమాన్ని నిలువరించడం వంటి అంశాలు ఉన్నట్లు సమాచారం."

వివరాలు 2లో

## జొన్న, మొక్కజొన్న రైతులకు గుడ్ న్యూస్ చెప్పిన తెలంగాణ ప్రభుత్వం

జొన్న, మొక్కజొన్న పంటల కొనుగోళ్లకు నిధులు కేటాయించిన రేవంత్ ప్రభుత్వం

రైతులను కాపాడాలని సీఎం రేవంత్ ఈ నిర్ణయం తీసుకున్నారన్న తుమ్మల

పంటల సేకరణకు తక్షణమే ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశం



**హైదరాబాద్ మే 23. నేషనలిస్ట్ వాయిస్**

తెలంగాణలోని అన్నదాతలకు రేవంత్‌రెడ్డి సర్కార్ తీపి కబురు అందించింది. రాష్ట్రంలో జొన్న, మొక్కజొన్న పంటల కొనుగోళ్లకు భారీగా నిధులను కేటాయిస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ వివరాలను వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు. మొక్కజొన్న కొనుగోలుకు రూ.1,800 కోట్లు, జొన్న కొనుగోలుకు రూ.1,100 కోట్లు కేటాయించినట్లు ఆయన తెలిపారు. మొక్కజొన్న సేకరించాలని తాము కోరినప్పటికీ కేంద్ర ప్రభుత్వం స్పందించలేదని, అందుకే రైతులను ఆదుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వమే స్వయంగా ముందుకొచ్చిందని మంత్రి స్పష్టం చేశారు.

వివరాలు 2లో

# ముంబైపై ఘన విజయంతో

మొదటిపేజీ తరువాయి

## ప్లే ఆఫ్స్‌కు రాజస్థాన్.. ఢిల్లీ, పంజాబ్, కోల్‌కతా ఇంటికి ..!

పంతొమ్మిదో సీజన్ ప్లే ఆఫ్స్ చివరి బెర్తును రాజస్థాన్ రాయల్స్(=ఖుయిర్‌ష్ఘుఅ =శీఖుశ్రీం) పట్టేసింది. ఉత్కంఠ పోరులో అదిరే ఆటతో ముంబై ఇండియన్స్(వీబఎఖుఱ ×అఎఖుఅం)కు చెక్ పెట్టిన రాజస్థాన్.. ఎలిమినేటర్ ఆడాలనుకున్న పంజాబ్ కింగ్స్, కోల్‌కతా నైట్ రైడర్స్, ఢిల్లీ క్యాపిటల్స్‌ను ఇంటికి పంపింది. వాంఖడేలో జోఫ్రా ఆర్చర్(32, 3-17) ఆల్‌రౌండ్ షోతో ముంబై బెంబేలెత్తిపోయింది. భారీ ఛేదనలో సూర్యకుమార్ యాదవ్(60) ఒంటరి పోరాటం చేసినా జట్టును గెలిపించలేకపోయాడు. ఎలిమినేటర్‌లో సన్‌రైజర్స్‌ను రాజస్థాన్ ఢీకొట్టనుంది. చివరి లీగ్ మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్ సమిష్టి కృషితో ప్లే ఆఫ్స్‌కు దూసుకెళ్లింది. గెలిస్తేనే ఎలిమినేటర్ బెర్తు దక్కనున్న వేళ జోఫ్రా ఆర్చర్(32, 3-17) చెలరేగాడు.వాంఖడేలో ముంబై ఇండియన్స్ బౌలర్లను బాదేసిన అర్చర్.. అనంతరం బంతితోనూ ఆ జట్టు బ్యాటర్లను వణికించాడు. బ్రిజేష్ శర్మ(2-26), బర్గర్(2-43) కీలక వికెట్లు తీసి సహకరించగా 8వ విజయం.. 16 పాయింట్లతో రాజస్థాన్ ప్లే ఆఫ్స్ బెర్తును ఖరారు చేసుకుంది.రాజస్థాన్‌కు భారీ స్కోర్ సమర్పించుకున్న ముంబై బ్యాటింగ్‌లో తడబడుతోంది. తొలి ఓవర్లోనే రోహిత్ శర్మ(0)ను డకౌట్ చేసిన ఆర్చర్(3-17) తర్వాతి ఓవర్లో నమన్ ధీర్(6)ను బౌల్డ్ చేసి రెండో వికెట్ అందించాడు. బర్గర్ ఓవర్లో రికెల్టన్(12)కవర్స్‌లో వైభవ్ చేతికి చిక్కగా. 24 వద్ద మూడో వికెట్ పడింది. అనంతరం సూర్యకుమార్ యాదవ్(60)తో కలిసి తిలక్ వర్మ(3) ఇన్నింగ్స్ నిర్మించాలనుకున్నాడు. కానీ, బ్రిజేష్ అతడిని బౌల్డ్ చేయడంతో పవర్ ప్లేలోనే నాలుగు వికెట్లు కోల్పోయింది ముంబై. విల్ జాక్స్(33) జతగా సూర్య ధనాధన్ ఆడగా ముంబై స్కోర్ వంద దాటింది. అయితే.. ఐదో వికెట్‌కు 63 రన్స్ జోడించిన జాక్స్‌ను యశ్ రాజ్ ఔట్ చేయగా వస్తూనే హార్దిక్ పాండ్యా(34) రెండు సిక్సర్లతో తన ఉద్దేశాన్ని చాటాడు. గెలిపించే బాధ్య తీసుకున్న ఈ ఇద్దరూ రాజస్థాన్‌ను భయపెట్టారు. రెండో స్పెల్‌లో ఆర్చర్ మరో వికెట్ అందిస్తూ పాండ్యాను వెనక్కి పంపాడు. కార్బిన్ బాష్(2) విఫలమవ్వగా.. శార్దూల్ ఠాకూర్(10 నాటౌట్) అండతో ముంబైని గట్టెక్కించాలనుకున్న సూర్యను బర్గర్ రిటర్న్ క్యాచ్‌తో పెవిలియన్ పంపడంతో రాజస్థాన్ విజయం ఖాయమైంది. చివరి ఓవర్లో 37 రన్స్ అవసరమవ్వగా శనక ఆరు పరుగులే ఇచ్చాడు. దాంతో.. 30 పరుగులతో గెలుపొందిన రాజస్థాన్ నాలుగో స్థానంతో మురిసింది.

### రాణించిన జురెల్, ఆర్చర్

ప్లే ఆఫ్స్ బెర్తును నిర్ణయించే మ్యాచ్‌లో రాజస్థాన్ బ్యాటర్లు టాపార్డర్ బ్యాటర్లు తేలిపోయారు. పవర్ ప్లేలోనే ముంబై ఇండియన్స్ బౌలర్లు మూడువికెట్లతో దెబ్బతీయగా.. మిడిలార్డర్ సైతం తడబడింది. దంచికొట్టే ఓపెనర్లు స్వల్ప స్కోర్‌కే ఔటైన వేళ ధ్రువ్ జురెల్(38), ఆర్చర్(32)లు ఆపద్భాదంవులయ్యారు. కానీ, డెత్ ఓవర్లలో శార్దూల్(2-41) విజృంభించినా జడేజా(19 నాటౌట్) మెరుపులతో రాజస్థాన్ రెండొందలు కొట్టింది.

# ఖమ్మం జిల్లా ఫుడ్ ఇన్స్పెక్టర్ ను తొలగించాలి

ప్రజల ఆరోగ్యాన్ని భ్రష్టు పట్టిస్తున్నాడు.

పలు రెస్టారెంట్లనుండి నెలవారి మామూళ్లు,లంచాలు తీసుకుంటూ తన ఆరోగ్యం బాగాలేదని చెప్పి విధులు నిర్వహణ.

జిల్లా కలెక్టర్ స్పందించి చర్యలు తీసుకోవాలి.

షేక్ బాజీ బాబా (జిల్లా అధ్యక్షుడు) ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ పార్టీ ఖమ్మం జిల్లా.

ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ మే

ఖమ్మం జిల్లా ఫుడ్ ఇన్స్పెక్టర్ నిర్వాకం వల్ల ఖమ్మం జిల్లా ప్రజల ఆరోగ్యం అస్తవ్యస్తంగా మారి అనారోగ్యం బారిన పడుతున్నారని, ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు షేక్ బాజీ బాబా విమర్శించారు.అభివృద్ధి చెందుతున్న ఖమ్మం పట్టణంలో వివిధ వ్యాపార వాణిజ్య సముదాయాలు ఏర్పడుతున్నాయని, ప్రధానంగా ఆహార పదార్థాల రుచులపై ప్రజలు ఎక్కువ మక్కువ చూపిస్తున్నారని, కానీ ఆహార పదార్థాల విషయంలో అన్ని కల్తీ జరుగుతున్న కూడా ఫుడ్ సేఫ్టీ అధికారులు తీవ్ర జాప్యం చేస్తూ లంచాలు దండుకుంటున్నారని,, ఆయన విమర్శించారు. ప్రధానంగా రెస్టారెంట్ లలో, హోటళ్లలో, అదేవిధంగా బిర్యానీ పాయింట్లు, ఆహార ప్రియుల సముదాయాలు మండిలలో, న్యూడిల్స్, పాయింట్లలలో, బహిరంగంగా ఆహార ప్రేమికులకు ఇష్టరాజ్యంగా వండించే పలు దుకాణాలలో కల్తీకారం, కల్తీ నూనె, కల్తీ పసుపు, కల్తీ అల్లం, కల్తీ స్పైసీలు, రంగురంగుల ద్రావణాలు, ఇష్టారాజ్యంగా వాడుతూ, ప్రజా ఆరోగ్యాన్ని దెబ్బతీస్తున్న కూడా ఫుడ్ సేఫ్టీ అధికారులు గాలికి వదిలేస్తున్నారని, వాటిపై తగు చర్యలు తీసుకోవడంలో వెనకడుగు వేస్తున్నారని, ప్రధానంగా ఫుడ్ సేఫ్టీ అధికారి తాను అనారోగ్యంగా ఉన్నానని, పలువురికి చెబుతూ జిల్లా ప్రజల ఆరోగ్యాన్ని గాలికి వదిలేస్తున్నాడని ఆయన విమర్శించారు. ఖమ్మం పట్టణ శివారులలో ఇష్టారాజ్యంగా “దాబా“లు ఏర్పాటు చేసుకున్నారని, మందు విక్రయాలు జరుగుతున్నాయని, పలు వివాదాలు, ఘర్షణలు గొడవలు, జరుగుతున్నాయని, వాటిపై ఎక్కడా కూడా చర్యలు తీసుకున్న పాపాన పోలేదని ఆయన అన్నారు. జిల్లాలో అదేవిధంగా ఖమ్మం పట్టణంలో చర్యలు తీసుకొని కేసులు నమోదు చేసి, హోటళ్లను అదేవిధంగా వివిధ అనధికారిక విక్రయాలు చేస్తూ ప్రజా ప్రాణాలతో చలగాటమాడుతున్న దుకాణాలపై చర్యలు తీసుకున్న దాఖరాలు, నోటీసులు ఇచ్చిన సందర్భాలు లేవని ఆయన విమర్శించారు.

మాంస ఆహార పదార్థాలను రెండు మూడు రోజులకు పైగా ఫ్రిజ్ లలో నిల్వ ఉంచి వాటిని ఆహార ప్రియులకు మళ్లీ అందిస్తున్న హోటల్ మరియు రెస్టారెంట్ ల పై కూడా చర్యలు తీసుకోవడం లేదు. హోటల్ నుండి రెస్టారెంట్ నుండి అదేవిధంగా వివిధ బాహ్య ప్రదేశాలలో నడుస్తున్న, వివిధ సముదాయాల నుండి తన అసిస్టెంట్ ద్వారా, తన అనుచరుల ద్వారా లంచాలను పొందుతూ ఖమ్మం జిల్లా ఫుడ్ ఇన్స్పెక్టర్, అనారోగ్యం పేరు చెప్పి, తన ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని, ప్రజా ఆరోగ్యాన్ని గాలికి వదిలేసారని, ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు షేక్ బాజీ బాబా విమర్శించారు. ఇప్పటికే ఖమ్మం పట్టణంలో కల్తీ నూనె, కల్తీ కారం, కల్తీ



పసుపు, కల్తీ అల్లం, రంగులను అద్దినటువంటి వివిధ రకాల ఆహారాలను ప్రజలకు అందిస్తూ వారి ఆరోగ్యాలను, భ్రష్టు పట్టిస్తూ వివిధ వ్యాపారాలను నిర్వహిస్తున్న వారిపై చర్యలు తీసుకోకుండా, లంచాలకు అలవాటు పడి, తన ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న జిల్లా ఫుడ్ ఇన్స్పెక్టర్ పై చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ ఐ యు ఎమ్ ఎల్ పార్టీ ఆధ్వర్యంలో “ధర్నా“ నిర్వహిస్తామని ఆయన పేర్కొన్నారు.

# మాజీ మంత్రి హరీష్ రావును కలిసిన ఎమ్మెల్యే జిఎంఆర్

పాటన్ చెరు / నేషనలిస్ట్ వాయిస్

విదేశీ పర్యటనను దిగ్విజయవంతంగా ముగించుకొని హైదరాబాద్ కి చేరుకున్న రాష్ట్ర మాజీ మంత్రివర్యులు, సిద్దిపేట శాసనసభ్యులు శ్రీ తన్నీరు హరీష్ రావు గారిని ఆదివారం ఉదయం పటాన్చెరు శాసనసభ్యులు శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఇటీవల హరీష్ రావు కుమారుడు ఆర్చిష్మాన్ ప్రఖ్యాత కొలంబియా యూనివర్సిటీలో ఎంబీఏ పూర్తి చేసుకున్న సందర్భంగా శుభాభినందనలు తెలిపారు. ఎమ్మెల్యే జిఎంఆర్ తో పాటు సంగారెడ్డి శాసనసభ్యులు శ్రీ చింతా ప్రభాకర్ , జహీరాబాద్ శాసనసభ్యులు శ్రీ మాణిక్ రావు సైతం కలుసుకున్నారు.

మొదటిపేజీ తరువాయి

# కర్ణాటకపై సీఎం విజయ్ చూపు.. బెంగళూరు మున్సిపల్ ఎన్నికల్లో ‘టీవీకే’ పోటీకి సిద్ధం?

ఐటీ హబ్ బెంగళూరు నగరంలో స్థానిక కన్నడిగులతో పాటు లక్షలాది మంది తమిళ ప్రజలు దశాబ్దాలుగా నివసిస్తున్నారు. అంతేకాకుండా, నటుడిగా విజయ్‌కు కర్ణాటక వ్యాప్తంగా, ముఖ్యంగా బెంగళూరులో భారీ సంఖ్యలో అభిమాన సంఘాలు, బలమైన ఫాలోయింగ్ ఉంది. ఇటీవల తమిళనాడు ఎన్నికల్లో టీవీకే సాధించిన చారిత్రాత్మక విజయాన్ని బెంగళూరులోని విజయ్ అభిమానులు పెద్ద ఎత్తున వేడుకలు జరుపుకుని తమ మద్దతును చాటుకున్నారు. ఈ సానుకూలతలను ఓట్లుగా మార్చుకుని, అక్కడి స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ అదృష్టాన్ని పరీక్షించుకోవాలని టీవీకే అధిష్ఠానం భావిస్తున్నట్లు ఇన్‌సైడ్ టాక్ నడుస్తోంది. కర్ణాటక రాజకీయాల్లోకి టీవీకే ఎంట్రీ ఇస్తుందనే వార్తలు బెంగళూరు రాజకీయ వర్గాల్లో ఇప్పుడే ప్రకంపనలు సృష్టిస్తున్నప్పటికీ... దీనిపై విజయ్ నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. పార్టీని ఇతర దక్షిణాది రాష్ట్రాలకు విస్తరించే వ్యూహంలో భాగంగానే ఈ ముందడుగు ఉండబోతోందని, త్వరలోనే బెంగళూరు ఎన్నికల పోటీపై టీవీకే స్పష్టత ఇచ్చే అవకాశం ఉందని పరిశీలకులు అంచనా వేస్తున్నారు.

మొదటిపేజీ తరువాయి

# ఇరాన్ అణ్వాయుధాలను కోరుకోవడం లేదు అధ్యక్షుడు పెజెష్కియాన్

స్థానిక మీడియా కథనాల ప్రకారం, అమెరికాతో చర్చలు జరుగుతున్న నేపథ్యంలో ఆయన ఈ ప్రకటన చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది.“ఈ ప్రాంతంలో అశాంతిని కోరుకుంటున్నది తాము కాదు. జియోనిస్ట్ ప్రభుత్వం (ఇజ్రాయెల్) మాత్రమే యుద్ధాన్ని, అశాంతిని సజీవంగా ఉంచడానికి ప్రయత్నిస్తోంది“ అని పెజెష్కియాన్ ఆరోపించారు. ‘గ్రేటర్ ఇజ్రాయెల్‘ ప్రణాళికను ఇజ్రాయెల్ అనుసరిస్తోందని విమర్శించారు. దేశ గౌరవంతో చర్చల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీపడబోమని ఆయన తేల్చిచెప్పారు. ఇరాన్‌లో ఏ నిర్ణయమైనా సుప్రీం నేషనల్ సెక్యూరిటీ కౌన్సిల్ (ఎస్ఎన్ఎస్ సీ) పరిధిలోనే, సుప్రీం లీడర్ అనుమతితోనే జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు.మరోవైపు, అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో ఆదివారం న్యూఢిల్లీలో మాట్లాడుతూ, ఇరాన్‌తో దౌత్యపరమైన చర్చల్లో గణనీయమైన పురోగతి సాధించామని తెలిపారు. రాబోయే గంటల్లో హర్మూజ్ జలసంధికి సంబంధించి ‘శుభవార్త‘ వెలువడవచ్చని ఆయన సూచించారు. ఇరాన్ ఎప్పటికీ అణ్వాయుధాన్ని కలిగి ఉండకూడదన్న అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వైఖరిని రూబియో మరోసారి పునరుద్ఘాటించారు.

మొదటిపేజీ తరువాయి

# హర్మూజ్ జలసంధి తెరుస్తాం.. ఆంక్షలు ఎత్తివేయండి: అమెరికాతో ఇరాన్ డీల్?

ఆక్సియోస్ (ఙూ×ఱశీం) కథనం ప్రకారం ఈ 60 రోజుల ఒప్పందంలో భాగంగా హర్మూజ్ జలసంధిని ఎలాంటి సుంకాలు లేకుండా తిరిగి తెరవడానికి ఇరాన్ అంగీకరించింది. నౌకల స్వేచ్ఛా రాకపోకల కోసం అక్కడ ఏర్పాటు చేసిన మైన్‌లను తొలగించనుంది. దీనికి బదులుగా, అమెరికా ఇరాన్ ఓడరేవులపై దిగ్బంధనాన్ని ఎత్తివేయనుంది. ఇరాన్ చమురు అమ్మకాలకు వీలుగా కొన్ని ఆంక్షలను సడలించడంతో పాటు స్తంభింపజేసిన ఇరాన్ నిధులను కూడా విడుదల చేయనుంది. అయితే, ఈ ఒప్పందంలో అత్యంత కీలకమైన ఇరాన్ అణు కార్యక్రమంపై మాత్రం ఇరు దేశాల మధ్య భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. అణ్వాయుధాలను తయారు చేయబోమని, యురేనియం శుద్ధిని నిలిపివేస్తామని ఇరాన్ హామీ ఇవ్వాలని ఒప్పంద ముసాయిదాలో ఉన్నట్లు ‘ఆక్సియోస్‘ పేర్కొంది. కానీ, ప్రాథమిక చర్చల్లో అణు కార్యక్రమం అంశం ఉండదని ఇరాన్ అధికారులు స్పష్టం చేస్తున్నారు. ఇరుపక్షాలు ఒక ప్రాథమిక అవగాహనకు వచ్చిన తర్వాతే ఈ క్లిష్టమైన అంశంపై చర్చిస్తారని ‘న్యూయార్క్ టైమ్స్‘ కూడా నివేదించింది.భారత్ పర్యటనలో ఉన్న అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో, ఈ ఒప్పందంపై కొన్ని గంటల్లో ప్రపంచం ఒక శుభవార్త వినే అవకాశం ఉందని ఆదివారం ఢిల్లీలో వ్యాఖ్యానించారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కూడా ఒప్పందం చాలావరకు కొలిక్కి వచ్చిందని, అయితే తుదిరూపు రావాల్సి ఉందని తెలిపారు. మరోవైపు ఇరాన్ విదేశాంగ శాఖ ప్రతినిధి ఇస్మాయిల్ బఖాయీ మాట్లాడుతూ.. అమెరికాతో సానుకూల వాతావరణం ఏర్పడుతున్నప్పటికీ, కీలక అంశాలపై ఒప్పందం కుదురుతుందని చెప్పలేమన్నారు. ఈ చర్చలకు మధ్యవర్తిత్వం వహించిన పాకిస్థాన్, త్వరలోనే మరో విడత చర్చలు నిర్వహించాలని ఆశిస్తున్నట్లు ప్రధాని షెహబాజ్ షరీఫ్ తెలిపారు. శాంతి చర్చలు జరుగుతున్నప్పటికీ ఒకవేళ అమెరికా మళ్లీ యుద్ధాన్ని ప్రారంభిస్తే ఇదివరకటి కంటే తీవ్రమైన పరిణామాలు ఉంటాయని ఇరాన్ చీఫ్ నెగోషియేటర్ మహమ్మద్ బఘేర్ ఘలీబాఫ్ హెచ్చరించడం ఉద్రిక్తతల తీవ్రతకు అద్దం పడుతోంది.

మొదటిపేజీ తరువాయి

# జొన్న, మొక్కజొన్న రైతులకు గుడ్ న్యూస్ చెప్పిన తెలంగాణ ప్రభుత్వం

భారీ దిగుబడుల నేపథ్యంలో రైతులను కాపాడాలనే లక్ష్యంతో సీఎం రేవంత్‌రెడ్డి ఈ నిర్ణయం తీసుకున్నారని తుమ్మల పేర్కొన్నారు. మొక్కజొన్న సేకరణకు ఇదివరకే రూ.4,000 కోట్లు విడుదల చేయగా, తాజా కేటాయింపులతో కలిపి ఆ మొత్తం రూ.5,800 కోట్లకు చేరిందన్నారు. జిల్లాల వారీగా ఈ పంటల సేకరణకు తక్షణమే ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. దీనితో పాటు పొద్దుతిరుగుడు రైతులను కూడా ఆదుకుంటామని, 25 శాతానికి మించి ఆ పంటను కొనుగోలు చేయాలని సీఎం ఆదేశించారని తెలిపారు.

మొదటిపేజీ తరువాయి

# డిస్కంల ప్రయివేటీకరణకు ఆమోదం!

సబ్సిడీల కోసమే రైతు డిస్కం ఏర్పాటుకు ప్రభుత్వం సంసిద్ధత వ్యక్తం చేసినప్పుడే విద్యుత్ ఉద్యోగులు, విద్యుత్‌రంగ నిపుణులు ఇలాంటి ప్రమాదాన్ని అంచనావేసి, ఆ ఏర్పాటును వ్యతిరేకించారు. ఇప్పుడు మంత్రివర్గ ఆమోదంతో ఆ ముసుగు తొలగిపోయినట్టు అయ్యింది. శనివారం మంత్రివర్గ సమావేశం నిర్ణయాలను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మీడియాకు వివరించారు. దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాలు ఆర్‌డీఎస్ఎస్‌లో చేరుతున్నాయనీ, మెరుగైన విద్యుత్ కోసమే తాము దీనికి ఆమోదం తెలిపామని వివరించారు. గత బీఆర్ఎస్ సర్కార్ చేసిన నిర్ణయాన్నే తాము అమలు చేస్తున్నామని చెప్పుకొచ్చారు. రెండో విడత ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని జూన్ 1న ఆసీఫాబాద్ జిల్లాలోని సిర్పూర్ కాగజ్‌నగర్‌లో ముఖ్యమంత్రి ప్రారంభిస్తారని తెలిపారు. ఈ విడతలో కేటాయించనున్న 2.5లక్షల ఇండ్లలో ప్రతి నియోజక వర్గానికి 2 వేల ఇండ్లు మంజూరు చేస్తామన్నారు. అందులో 1500 కొత్తవి కాగా, మిగతా 500 ఇండ్లు వివిద కారణాల చేత పూర్తి కాని వాటిని పరిగణలోకి తీసుకుంటామని తెలిపారు. రాష్ట్రంలో ఉన్న 14,800 పూరి గుడిసె వాసులందరికి సెకండ్ ఫేస్‌లో ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామన్నారు. కోర్ అర్బన్‌లోని 24 నియోజకవర్గాల్లో ఎల్ఐజీ స్లాబ్ కింద లక్ష ఇండ్లు నిర్మించాలని క్యాబినెట్ నిర్ణయించిందని తెలిపారు. అందులో 18 వేల మంది మాత్రమే స్థలాలున్నాయన్నారు. మిగతా వారికి నివసించే ప్రాంతాల్లోనే ఇండ్లు కట్టిస్తామన్నారు. ఇందుకు సంబంధించి త్వరలో మార్గదర్శకాలు విడుదల చేస్తామని చెప్పారు. లక్ష ఇండ్లలో ఎంఐజీ స్లాబ్ కింద 30 శాతం ఇండ్లను నిర్మిస్తామనీ, వాటిని లబ్దిదారులకు నామినల్ ధరపై కేటాయించడం ద్వారా వచ్చే మొత్తాన్ని ఎల్ఐజీకి వెచ్చిస్తామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకం అమలు చేసేందుకు క్యాబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందన్నారు. 2027 గోదావరి పుష్కరాల పనులకు రూ.1,000 కోట్లు కేటాయిస్తూ మంత్రి వర్గం ఆమోదం తెలిపిందన్నారు. తొలివిడతగా రూ.300 కోట్లు మంజూరుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని పేర్కొన్నారు. రాష్ట్రంలోని డీసీఎమ్ఎస్‌లను మార్క్‌ఫెడ్‌లో, తెలంగాణ రూరల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్‌ను హాకాలో విలీనం చేసేందుకు క్యాబినెట్ నిర్ణయించిందని తెలిపారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్ మిగిలిన పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తామన్నారు. ఇందుకు సంబంధించి భూ సేకరణకు రూ. 587 కోట్లు కేటాంచినట్టు తెలిపారు. తెలంగాణ లైఫ్ సైన్సెస్ హబ్ పాలసీని క్యాబినెట్ ఆమోదించినట్టు తెలిపారు. 2030 నాటికి రూ. 25 బిలియన్ డాలర్ల పెట్టుబడులు ఆకర్శించేలా ఈ పాలసీని రూపొందించినట్టు పొంగులేటి తెలిపారు. జర్నలిస్టుల ఇండ్ల స్థలాల గురించి మీడియా ప్రతినిధులు అడగ్గాడ ‘త్వరలో నిర్వహించబోయే క్యాబినెట్ సమావేశంలో చర్చించి, నిర్ణయం తీసుకుంటాం..’ అని ఆయన చెప్పారు. విలేకర్ల సమావేశంలో మంత్రులు వాకిటి శ్రీహరి, అడ్లూరి లక్షణ కుమార్ కూడా పాల్గొన్నారు.

# కోకాపేటలో భారీ అగ్నిప్రమాదం

## ఒక్కసారిగా చెలరేగిన మంటలు

ఈ మంటలు క్రమంగా అపార్ట్ మెంట్ లోని ఫ్లాట్లకు వ్యాపించే అవకాశం ఉండటంతో.. అపార్ట్ మెంట్ వాసులు భయంతో బయటికి పరుగులు తీశారు. సి బ్లాక్ లోని సెల్లార్ మంటలు చెలరేగడంతో.. వెంటనే ఫైర్ సిబ్బందికి సమాచారమివ్వగా.. ఫైరింజన్లు ఘటనా ప్రాంతానికి చేరుకుని మంటల్ని ఆర్పేందుకు శ్రమిస్తున్నాయి. కాగా.. షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగినట్లు ప్రాథమికంగా తెలుస్తోంది. ఏరియా పోలీసులు ఇప్పటికే ఘటనా స్థలానికి చేరుకుని విచారణ ప్రారంభించారు. ఈ అగ్నిప్రమాద ఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

మొదటిపేజీ తరువాయి

# ప్రొఫెసర్ నాగేశ్వర్ పై కేసులు తక్షణమే ఎత్తివేయండి

## ఏపీ ప్రభుత్వానికి హరీశ్ రావు విజ్ఞప్తి

జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, కూటమి ప్రభుత్వంపై ప్రముఖ రాజనీతి విశ్లేషకుడు ప్రొఫెసర్ కె. నాగేశ్వర్ చేసిన వ్యాఖ్యలు రెండు తెలుగు రాష్ట్రాల్లో తీవ్ర రాజకీయ దుమారం రేపిన సంగతి తెలిసిందే. వైసీపీ అధినేత జగన్‌ను అరెస్ట్ చేయాలంటూ పవన్ కల్యాణ్ కేంద్ర హోంమంత్రి అమిత్ షాను కోరినట్టు... జగన్ మనకు లాంగ్ టైమ్ ఫ్రెండ్, ఆయనతో స్నేహంగా ఉండాలని పవన్ కు అమిత్ షా చెప్పినట్టు ప్రొఫెసర్ నాగేశ్వర్ చేసిన కామెంట్స్‌ను జనసేన పార్టీ తీవ్రంగా తప్పుబట్టింది. ఆయన వైసీపీకి తొత్తుగా మారి అవాస్తవాలు మాట్లాడుతున్నారంటూ సోషల్ మీడియాలో జనసైనికులు పెద్ద ఎత్తున విమర్శలు గుప్పించడమే కాకుండా, ఏపీలోని పలు పోలీస్ స్టేషన్లలో ఆయనపై ఫిర్యాదులు చేయడంతో కేసులు కూడా నమోదయ్యాయి.ఈ నేపథ్యంలో, తీవ్ర ఒత్తిడి ఎదుర్కొన్న ప్రొఫెసర్ నాగేశ్వర్, తాను చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుంటున్నట్లు బేషరతుగా ప్రకటించారు. అయినప్పటికీ ఆయనపై నమోదైన కేసులను ఏపీ పోలీసులు ఇంకా కొనసాగిస్తుండడంపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. దీనిపై తాజాగా తెలంగాణ మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్ రావు స్పందించారు. ఎక్స్ వేదికగా ఆయన ఏపీ ప్రభుత్వ తీరును తప్పుబడుతూ ఒక పోస్ట్ చేశారు. ప్రొఫెసర్ నాగేశ్వర్ తన వ్యాఖ్యలను బేషరతుగా ఉపసంహరించుకున్నట్లు ప్రకటించిన తర్వాత కూడా, కక్షపూరిత ధోరణితో ఆయనపై కేసులు నమోదు చేసి వేధించడం ఎంతమాత్రం సరికాదని హరీశ్ రావు హితవు పలికారు. భావప్రకటనా స్వేచ్ఛను గౌరవించాలని, ప్రొఫెసర్‌పై పెట్టిన అన్ని కేసులను ఏపీ ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. హరీశ్ రావు చేసిన ఈ ట్వీట్‌పై ఏపీ ప్రభుత్వం, జనసేన శ్రేణులు ఎలా స్పందిస్తాయో వేచి చూడాలి.

# బాధిత కుటుంబానికి మేఘన్న అభయహస్తం అందజేత

(నేషనలిస్ట్ వాయిస్) వనపర్తి జిల్లా ప్రతినిధి

పెద్దమందడి మండలం దొడగుంటపల్లి గ్రామానికి చెందిన బూసని చంద్రయ్య అనారోగ్యంతో శనివారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి బాధిత కుటుంబానికి మేఘన్న అభయహస్తం ద్వారా రూ. 5వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఇట్టి ఆర్థిక సహాయాన్నీ ఎమ్మెల్యే వ్యక్తి గత పి ఆర్ ఓ గోపాల్ బాధిత కుటుంబానికి అందజేశారు.



# వరి కొయ్యలు కాల్చొద్దు రైతులకు ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి కీలక విజ్ఞప్తి

హుజురాబాద్ మే 24 (నేషనలిస్ట్ వాయిస్)

హుజురాబాద్ నియోజకవర్గ రైతులకు ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ముఖ్య విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం ఎండలు తీవ్రంగా ఉన్న నేపథ్యంలో రైతులు పొలాల్లో వరి కొయ్యలు, గడ్డి, పంట అవశేషాలను కాల్చడం వల్ల భారీ అగ్ని ప్రమాదాలు సంభవిస్తున్నాయని తెలిపారు. పొలాల్లో కొయ్యలు కాల్చడం వల్ల మంటలు అదుపుతప్పి పక్కనే ఉన్న పండ్ల తోటలు, తాటివనాలు, ఈతవనాలు, మోటారు విద్యుత్ వైర్లు దగ్ధమవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ తోటలపై ఆధారపడి జీవనం సాగిస్తున్న రైతులు, గౌడ సోదరులు, వ్యవసాయ కార్మికులు తీవ్రంగా నష్టపోతున్నారని పేర్కొన్నారు.అలాగే కొన్ని ప్రాంతాల్లో మంటలు వ్యాపించి వరి ధాన్యం నిల్వలు, కోతకు సిద్ధంగా ఉన్న పంటలు కూడా కాలిపోతున్నాయని తెలిపారు. దీంతో రైతులకు లక్షల రూపాయల ఆర్థిక నష్టం జరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్నో నెలలు శ్రమించి పండించిన ధాన్యం క్షణాల్లో బూడిదవుతుండటం బాధాకరమన్నారు.అంతేకాకుండా వరి కొయ్యలు కాల్చడం వల్ల భూమిలోని సేంద్రియ పదార్థాలు, ఉపయోగకరమైన సూక్ష్మ జీవులు నశించి భూమి సారవంతం తగ్గిపోతుందని ఎమ్మెల్యే తెలిపారు. దీని ప్రభావంతో భవిష్యత్తులో పంటల దిగుబడి కూడా తగ్గే ప్రమాదం ఉందన్నారు. రైతులు తాత్కాలికంగా సులభమని భావించి కొయ్యలు కాల్చితే, దీర్ఘకాలంలో నేల నాణ్యత దెబ్బతిని వ్యవసాయానికి నష్టం జరుగుతుందని హెచ్చరించారు. పొలాల్లోని పంట అవశేషాలను కాల్చకుండా వాటిని సేంద్రియ ఎరువులుగా, పశువుల మేతగా లేదా ఇతర అవసరాలకు వినియోగించాలని సూచించారు. చిన్న నిర్లక్ష్యం వల్ల సంవత్సరాల కష్టం క్షణాల్లో బూడిదవుతోందని అన్నారు.గ్రామ ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండి అగ్ని ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ఎక్కడైనా మంటలు కనిపించిన వెంటనే అగ్నిమాపక శాఖకు స్థానిక అధికారులకు సమాచారం ఇవ్వాలని కోరారు. ప్రకృతి సంపదను, పంటలను, భూమి సారాన్ని, రైతుల జీవనాధారాలను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పేర్కొన్నారు.





# వేసవిలో పిల్లల భద్రతపై తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలి

**- బావులు, కాలువలు, చెరువుల్లో ఈతకు వెళ్లడం ప్రమాదకరం : కేశవపట్నం ఎస్ఐ శేఖర్ రెడ్డి**

శంకరపట్నం మే 24, (నేషనలిస్ట్ వాయిస్)



వేసవి సెలవుల నేపథ్యంలో చిన్నారులు, యువకులు సరదాగా బావులు, కాలువలు, చెరువులు, నీటి కుంటల్లో ఈతకు వెళ్లి ప్రమాదాలకు గురవుతున్న సంఘటనలు ఇటీవల పెరుగుతున్నాయని కేశవపట్నం ఎస్ఐ శేఖర్ రెడ్డి తెలిపారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో తల్లిదండ్రుల పర్యవేక్షణ లేకుండా పిల్లలు గుంపులుగా వెళ్లి ఈత కొట్టడం వల్ల ప్రాణాపాయ పరిస్థితులు ఏర్పడుతున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పిల్లలు ఈత రాకపోయినా సరదా కోసం లోతైన నీటి ప్రాంతాల్లోకి దిగడం, ప్రమాదాలను అంచనా వేయకపోవడం వల్ల అనుకోని విషాదాలు చోటు చేసుకుంటున్నాయని అన్నారు. వేసవి కాలంలో ఎక్కువగా కాలువలు, చెరువులు, బావుల వద్దకు వెళ్లకుండా పిల్లలకు ముందుగానే అవగాహన కల్పించాలని తల్లిదండ్రులకు సూచించారు.అదేవిధంగా మైనర్ పిల్లలకు ద్విచక్ర వాహనాలు ఇవ్వడం కూడా ప్రమాదాలకు కారణమవుతోందని ఎస్ఐ శేఖర్ రెడ్డి హెచ్చరించారు. డ్రైవింగ్ అనుభవం లేకపోవడం, ట్రాఫిక్ నియమాలపై అవగాహన లేకపోవడం వల్ల చిన్న వయస్సులోనే ప్రమాదాలకు గురై ప్రాణాలు కోల్పోయే పరిస్థితులు ఏర్పడుతున్నాయని అన్నారు. చట్ట ప్రకారం మైనర్లకు వాహనాలు ఇవ్వడం నేరమని, అలాంటి ఘటనలు జరిగితే తల్లిదండ్రులపైనా చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందని స్పష్టం చేశారు.తల్లిదండ్రులు పిల్లల కదలికలపై ఎప్పటికప్పుడు నిఘా ఉంచాలని, ఎక్కడికి వెళ్తున్నారు, ఎవరితో తిరుగుతున్నారు అనే విషయాలను తెలుసుకోవాలని సూచించారు. అలాగే గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, యువజన సంఘాలు కలిసి పిల్లల్లో భద్రతపై అవగాహన పెంచాలని కోరారు.

# రాయికల్ ప్రథమ పోచమ్మ తల్లికి బోనాలు

(నేషనలిస్ట్ వాయిస్) రాయికల్ మే24

రాయికల్ : రాయికల్ పట్టణంలోని కేశవ నగర్ లో విశ్వబ్రాహ్మణ మనుమయ భక్త బృందం ఆధ్వర్యంలో పోచమ్మ తల్లికి ఆదివారం బోనాలు ఘనంగా సమర్పించారు. ఈ సందర్భంగా మాటలు ఇంటింటికి బోనం తీస్తూ డప్పు చప్పుల్లు మరియు పోతరాజుల నడుమ భక్తి శ్రద్ధలతో ఊరేగింపుగా వెళ్లి పోచమ్మ తల్లికి బోనాలు సమర్పించారు. రాయికల్లో ప్రథమ పోచమ్మ తల్లికి గత సంవత్సరం పున విగ్రహ ప్రతిష్ట ఏర్పాటు చేసిన సందర్భంగా 11 నెలలలో మారుబోనం తీయడానికి విశ్వబ్రాహ్మణ కులస్తులు అందరూ కలిసి ఐకమత్యంతో ఆదివారం అమ్మవారికి బోనాలు సమర్పించుకున్నారు. ఈ కార్యక్రమంలో గట్టుపల్లి నరహరి, గట్టుపల్లి శ్రీనివాస్, గట్టుపల్లి నర్సయ్య, పెడివెల్లి నడిపి నర్సయ్య,ఇమ్మడి విజయ్ కుమార్, పెడివెల్లి అభినవ్, గట్టుపల్లి రవి కిరణ్, గట్టుపల్లి నవీన్ లతోపాటు భక్తులు మాతలు తదితరులు పాల్గొన్నారు.



# మొలంగూర్ మినరల్ వాటర్ ప్లాంట్ అధ్యక్షుడిగా గూళ్ల శ్రీనివాస్ ఏకగ్రీవ ఎన్నిక

శంకరపట్నం మే 24, (నేషనలిస్ట్ వాయిస్)



శంకరపట్నం మండలంలోని మొలంగూర్ గ్రామ మినరల్ వాటర్ ప్లాంట్ అధ్యక్షుడిగా గూళ్ల శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం గ్రామంలోని మినరల్ వాటర్ ప్లాంట్ ప్రాంగణంలో గ్రామ సర్పంచ్ పూదరి రాజు ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి వాటర్ ప్లాంట్ సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు హాజరై ప్లాంట్ నిర్వహణ, గ్రామ ప్రజలకు అందిస్తున్న సేవలపై చర్చించారు. సమావేశంలో ప్లాంట్ అభివృద్ధి, తాగునీటి సరఫరాను మరింత మెరుగుపర్చే దిశగా పలు అంశాలపై సభ్యులు అభిప్రాయాలు వ్యక్తం చేశారు. అనంతరం అధ్యక్ష పదవికి గూళ్ల శ్రీనివాస్ పేరును ప్రతిపాదించగా సభ్యులంతా మద్దతు తెలపడంతో ఆయనను ఏకగ్రీవంగా అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ పూదరి రాజు మాట్లాడుతూ గ్రామ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీటిని అందించడంలో వాటర్ ప్లాంట్ కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు. నూతన అధ్యక్షుడు గూళ్ల శ్రీనివాస్ సమర్థవంతంగా బాధ్యతలు నిర్వర్తించి ప్లాంట్ అభివృద్ధికి కృషి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. నూతన అధ్యక్షుడు గూళ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ ప్రజలకు నాణ్యమైన తాగునీటిని అందించడంతో పాటు ప్లాంట్ నిర్వహణను మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా కొనసాగించేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో వాటర్ ప్లాంట్ సభ్యులు, గ్రామ పెద్దలు, యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలు - ఎమ్మెల్యే బిఎల్ఆర్

**కాంగ్రెస్ నాయకులు గడ్డం పురుషోత్తం రెడ్డి ఇంట్లో నిర్వహించిన మైసమ్మ తల్లి పండుగ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బిఎల్ఆర్**

మాడ్గులపల్లి మే 24(నేషనలిస్ట్ వాయిస్)

నల్గొండ జిల్లా మాడ్గులపల్లి మండలం తోపుచర్ల గ్రామంలో కాంగ్రెస్ నాయకులు గడ్డం పురుషోత్తం రెడ్డి నిర్వహించిన మైసమ్మ తల్లి పండుగ వేడుకలో మిర్యాలగూడ శాసన సభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి డీసీసీ అధ్యక్షులు పున్నా కైలాష్ నేత మిర్యాలగూడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, మండల నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలో కలిసి పాల్గొన్నారు. అనంతరం తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి నాయకులతో కలిసి కేక్ కట్ చేసి, మహేష్ కుమార్ గౌడ్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి, ప్రజా ప్రభుత్వ విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ నిరంతరం శ్రమిస్తున్నారని కొనియాడారు. ఆయన నిబద్ధత నాయకత్వ పటిమ పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపాయని పేర్కొన్నారు.



# మొలంగూర్ ఉన్నత పాఠశాలలో 2003-04 SSC బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

మొలంగూర్, మే 24 (నేషనలిస్ట్ వాయిస్)

మొలంగూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2003-04 రాజ బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం హర్షోల్లాసాల మధ్య ఘనంగా నిర్వహించబడింది. దాదాపు 23 సంవత్సరాల అనంతరం ఒకే వేదికపై కలుసుకున్న పూర్వ విద్యార్థులు తమ చిన్ననాటి పాఠశాల రోజుల్ని గుర్తుచేసుకుంటూ భావోద్వేగానికి లోనయ్యారు. పాఠశాల ఆవరణలో అడుగుపెట్టిన క్షణం నుంచి పాత జ్ఞాపకాలు మళ్లీ కళ్లముందు కదలాడగా, ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుంటూ ఆనందాన్ని వ్యక్తం చేశారు.తమ విద్యాభ్యాస కాలంలో గురువుల వద్ద నేర్చుకున్న పాఠాలు, ఆటపాటలు, స్నేహితులతో గడిపిన మధుర క్షణాలు, పాఠశాల వార్షికోత్సవాలు, పరీక్షల సందర్భాలు వంటి అనేక అనుభవాలను విద్యార్థులు పరస్పరం పంచుకున్నారు. ఈ సందర్భంగా పలువురు తమ జీవితాల్లో ఉన్నత స్థానాలకు చేరుకోవడానికి పాఠశాల, గురువుల ప్రోత్సాహమే కారణమని పేర్కొన్నారు. అనంతరం తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను శాలువాలు, పూలమాలలు, మెమెంటోలతో ఘనంగా సన్మానించారు. విద్యార్థుల ప్రేమాభిమానాలకు స్పందించిన ఉపాధ్యాయులు పూర్వ విద్యార్థుల సేవా భావాన్ని కొనియాడుతూ, ఇంతకాలం తర్వాత కూడా గురువులను గుర్తుంచుకొని సన్మానించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు.



# పాలకుర్తిలో ఘనంగా మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలు

**పులి గణేష్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు**

జనగామ జిల్లా, మే 24 (నేషనలిస్ట్ వాయిస్)

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలను పాలకుర్తి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర కార్యదర్శి, ఓబీసీ నాయకుడు పులి గణేష్ గౌడ్ ఆధ్వర్యంలో అత్యంత ఉత్సాహభరితంగా నిర్వహించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, పీసీసీ వైస్ ప్రెసిడెంట్ అనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ వేడుకల్లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టి సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా పులి గణేష్ గౌడ్ మాట్లాడుతూ, మహేష్ కుమార్ గౌడ్ నాలుగు దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీకి అంకితభావంతో సేవలందిస్తున్న ఆదర్శ నాయకుడని కొనియాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఆయన చేస్తున్న కృషి కార్యకర్తలకు స్ఫూర్తిదాయకమని అన్నారు. గ్రామ స్థాయి నుంచి పార్టీని మరింత బలపర్చేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు.



# పోలవరం పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించిన ఎంపీ పురందేశ్వరి

## - కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త కృషితో ప్రాజెక్ట్ త్వరితగతిన పూర్తి

## - జీవనాడి అభివృద్ధికి మోదీ ప్రభుత్వం పెద్దపీట





**పోలవరం, మే 24 (నేషనలిస్ట్ వాయిస్):**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జీవనాడిగా భావిస్తున్న బహుళార్థసాధక పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణ పనులను రాజమండ్రి పార్లమెంట్ సభ్యురాలు దగ్గుపాటి పురందేశ్వరి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఆదివారం ప్రాజెక్ట్ ప్రాంతాన్ని సందర్శించిన ఆమె, అక్కడ జరుగుతున్న నిర్మాణ పనుల పురోగతిని స్వయంగా అడిగి తెలుసు కున్నారు. ప్రస్తుతం సాగుతున్న పనులు, రాబోయే రోజుల్లో పూర్తి చేయాల్సిన క్లిష్టమైన నిర్మాణ కార్య క్రమాలపై సంబంధిత ఉన్నతాధి కారులతో ఆమె సమగ్రంగా సమీక్షిం చారు. ఈ సందర్భంగా ఎంపీ పురందేశ్వరి మాట్లాడుతూ, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వం లోని కేంద్ర ప్రభుత్వం పోలవరాన్ని జాతీయ ప్రాజెక్ట్‌గా గుర్తించి, నిర్మాణానికి అవసరమైన నిధులను ఎప్పటికప్పుడు విడుదల చేస్తోందని కొనియాడారు. కేంద్ర ప్రభుత్వ సంపూర్ణ సహకారం వల్లే ప్రాజెక్ట్ పనులు వేగంగా ముందుకు సాగుతున్నాయని, ఇది రాష్ట్ర భవిష్యత్ అభివృద్ధికి ఎంతో దోహదపడుతుందని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు.

అలాగే "కేంద్ర ప్రభుత్వ నిధులు, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రత్యేక చొరవ, రాష్ట్ర ప్రభుత్వ ఉమ్మడి కృషితో పోలవరం ప్రాజెక్ట్ త్వరితగతిన పూర్తి కానుంది. ఇది ఆంధ్రప్రదేశ్ ప్రగతికి నూతన దిశను చూపిస్తుంది." అని

దగ్గుపాటి పురందేశ్వరి, రాజమండ్రి ఎంపీ తెలిపారు. అంతే కాకుండా పనులు వేగవంతం చేయాలని అధికారులకు సూచన ప్రాజెక్ట్ పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయడానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను, అలాగే సాంకేతిక అంశాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. పనుల్లో ఎలాంటి జాప్యం లేకుండా మరింత వేగవంతం చేయాలని, నాణ్యతా ప్రమాణాలు పాటించాలని ఈ సందర్భంగా అధికారులకు ఆమె కీలక సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# బ్రదర్స్ డే సందర్భంగా కేక్ కట్ చేసిన చిన్నారులు

**ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మే 24 (నేషనలిస్ట్ వాయిస్ న్యూస్)**





బ్రదర్స్ డే సందర్భంగా చిన్నారులు సెబాస్టియన్ పాల్, క్రీస్తు జ్యోతి ఆనందంగా కేక్ కట్ చేసి వేడుకలు జరుపుకున్నారు. అన్నా చెల్లెళ్ల ప్రేమాభిమానాలకు ప్రతీకగా నిర్వహించిన ఈ వేడుక కుటుంబ సభ్యుల మధ్య సంతోష వాతావరణా న్ని తీసుకొచ్చింది. అన్న సెబాస్టియన్ పాల్ తన చెల్లి క్రీస్తు జ్యోతితో కలిసి కేక్ కట్ చేసి ఒకరికి ఒకరు కేక్ తినిపించుకుంటూ సందడి చేశారు. చిన్నారుల ముద్దైన అనుబంధం అక్కడున్న వారిని ఆకట్టుకుంది. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు మాట్లాడుతూ అన్నా చెల్లెళ్ల ప్రేమ ఎప్పటికీ ప్రత్యేకమైందని, ఇలాంటి వేడుకలు కుటుంబ బంధాల ను మరింత బలపరుస్తాయ ని తెలిపారు.

# ఏలూరి శ్రీనివాసరావును కలిసిన తెలంగాణ పబ్లిక్ హెల్త్ డాక్టర్స్ అసోసియేషన్ ఖమ్మం జిల్లా కార్యవర్గం

**ఖమ్మం బ్యూరో (నేషనలిస్ట్ వాయిస్) మే 24**



ఖమ్మం:తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు, టీ జి ఇ జె ఏ సి సెక్రెటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావును తెలంగాణ పబ్లిక్ హెల్త్ డాక్టర్స్ అసోసియేషన్ ఖమ్మం జిల్లా కార్యవర్గం ఆదివారం మర్యాదపూర్వకంగా కలుసుకుంది.తెలంగాణ పబ్లిక్ హెల్త్ డాక్టర్స్ అసోసియేషన్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు డాక్టర్ శ్రీకాంత్, కార్యదర్శి డాక్టర్ బాలకృష్ణ ఆధ్వర్యంలో ప్రతినిధుల బృందం ఏలూరి శ్రీనివాసరావుతో భేటీ అయి, రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ వైద్యులు ఎదుర్కొంటున్న పలు కీలక సమస్యలపై కూలంకషంగా చర్చించింది.ప్రధాన చర్చనీయాంశాలు: సర్వీస్ రూల్స్ & ప్రమోషన్లు: రాష్ట్రవ్యాప్తంగా పబ్లిక్ హెల్త్ డాక్టర్లు తమ సర్వీస్ రూల్స్ మరియు ప్రమోషన్ల విషయంలో ఎదుర్కొంటున్న ఇబ్బందులను టీజీవో అధ్యక్షుల దృష్టికి తీసుకెళ్లారు. టీజీవోతో కలిసి సంయుక్త కార్యాచరణ:డాక్టర్ల సమస్యల పరిష్కారానికి తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ తో కలిసి నడవాలని ఈ సందర్భంగా నిర్ణయించారు. అఫిలియేషన్‌పై ప్రాథమిక చర్చ: తెలంగాణ పబ్లిక్ హెల్త్ డాక్టర్స్ అసోసియేషన్‌ను టీజీవోకు అనుబంధ (ూటటఅశ్రీఋఖ్వస) సంఘంగా చేర్చి, కలిసి ప్రయాణించాలని ప్రాథమికంగా చర్చించారు. ఈ సంయుక్త కార్యాచరణను ఖమ్మం జిల్లా నుంచే ప్రారంభించాలని ప్రతినిధులు ఒక తీర్మానానికి వచ్చారు. వైద్యుల సేవలను కొనియాడిన ఏలూరి శ్రీనివాసరావు:వైద్యుల సమస్యలపై సానుకూలంగా స్పందించిన టీజీవో రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ... ప్రజల ప్రాథమిక ఆరోగ్య పరిరక్షణలో వైద్యులు అత్యంత ఓర్పుతో అందిస్తున్న సేవలు ఎనలేనివని కొనియాడారు. డాక్టర్ల సమస్యల పరిష్కారానికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని భరోసా ఇచ్చారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ప్రమోషన్లు, సరైన సర్వీస్ రూల్స్ కల్పించేలా ప్రభుత్వంతో చర్చించి, సమస్యల పరిష్కారానికి గట్టిగా కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. టీజీవో అధ్యక్షుడి హామీ పట్ల పబ్లిక్ హెల్త్ డాక్టర్స్ అసోసియేషన్ తీవ్ర హర్షం వ్యక్తం చేసింది.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర ప్రతినిధులు డాక్టర్ రాంబాబు,డాక్టర్ శ్రీనివాస్, జిల్లా అసోసియేషన్ ప్రతినిధులు డాక్టర్ సుబ్బారావు, డాక్టర్ శ్రవణ్ కుమార్, , డాక్టర్ రమేష్,డాక్టర్ రత్న మనోహర్, డాక్టర్ సాయి, డాక్టర్ రాధాకృష్ణ, డాక్టర్ అనిత, డాక్టర్ స్రవంతి,డాక్టర్ నవ్య కాంత్,డాక్టర్ అవినాష్, డాక్టర్ అర్జున్ గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యక్తి పై కత్తితో దాడి

**(నేషనలిస్ట్ వాయిస్) చండూరు మండలం మే 24**

నల్గొండ జిల్లా చండూరు మండల కేంద్రంలో ఆదివారం మధ్యాహ్న సమయంలో చండూరు మార్కెట్ యార్డ్ లో పాత కక్షలతో చండూరు టౌన్ కు చెందిన నాగిళ్ల నరేష్ మరియు బుషిపాక విజయ్ అను ఇద్దరు వ్యక్తులు ధోటి శివ పై కత్తితో దాడి చేయగా దోటి శివ కు ఎడమ భుజం పైన,కడుపు వద్ద రక్తపు గాయాలు అయినవి. గాయాలైన వ్యక్తిని ఆసుపత్రికి తరలించడం జరిగింది. ఘటనపై ధోటి శివ ఫిర్యాదు మేరకు చండూరు ఎస్ ఐ శివ కుమార్ ఎఫ్ ఐ ఆర్ నమోదుచేసి కేసు దర్యాప్తు చేయడం జరిగింది.



# మాజీ ఎంపిటిసి నల్లమోతు లక్ష్మయ్య, నల్లమోతు వెంకట నర్సయ్య చేతుల మీదుగా

## సుడా చైర్మన్ దుర్గాప్రసాద్, ఎమ్మెల్యే రాందాస్ నాయక్‌కు ఘన సన్మానం

**ఖమ్మం బ్యూరో (నేషనలిస్ట్ వాయిస్) మే 24**

ఖమ్మంలోని ఎస్ఆర్ గార్డెన్లో నిర్వహించిన ఆత్మీయ సమావేశం ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ దుర్గాప్రసాద్, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ పాల్గొన్నారు. వారికి మాజీ ఎంపిటిసి నల్లమోతు లక్ష్మయ్య, మాజీ పాలకవర్గ సభ్యులు నల్లమోతు వెంకట నర్సయ్య ఘనంగా సన్మానం నిర్వహించారు. శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలు అందజేసి సత్కరించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ ప్రజా సేవలో నిబద్ధతతో పనిచేస్తున్న నాయకులను గౌరవించడం సమాజానికి మంచి సందేశాన్ని ఇస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న అతిథులు పరస్పరం అభినందనలు తెలియజేసుకున్నారు. స్థానిక నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. సమావేశం ఆత్మీయతతో కొనసాగింది.



# సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ గ్రంధాలయ చైర్మన్ ఖాదర్ బాబా అభినందన సభలో పాల్గొన్న రాయల నాగేశ్వరరావు

**ఖమ్మం బ్యూరో (నేషనలిస్ట్ వాయిస్) మే 24**

ఖమ్మం నగరంలోని యస్.ఆర్ గార్డెన్ నందు సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మరియు గ్రంధాలయ చైర్మన్ ఖాదర్ బాబా అభినందన సభ ఘనంగా జరిగింది..ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క,వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు పాల్గొన్నారు..ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు పాల్గొని,పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, ఖాదర్ బాబా ను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు..

# రవీంద్ర రెడ్డి మరియు తిరుపతి రావు లను ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి పరామర్శ

**ఖమ్మం బ్యూరో (నేషనలిస్ట్ వాయిస్) మే 24**

ఖమ్మం: ఆరోగ్య సమస్యతో బాధ పడుతున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు రవీంద్ర రెడ్డి ను రాపర్తి నగర్ నివాసంకు వెళ్లి ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి ఆదివారం పరామర్శించారు. ఆరోగ్య వివరాలు తెలుసుకున్నారు. అదేవిధంగా ఖమ్మం నగరం 27వ డివిజన్ లో ఆరోగ్య సమస్యతో బాధ పడుతున్న తిరుపతి రావు కు శ్రీనివాస నగర్ నివాసనికి వెళ్లి పరామర్శించారు. ధైర్యంగా ఉండాలి చికిత్స అనంతరం తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అడిగి తెలుసుకున్న ఎంపీ.. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. పార్టీ కార్యకర్తలకు, నాయకులకు అండగా ఉంటామని ఈ సందర్భంగా ఆయన భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంపీ రఘురాం రెడ్డి వెంట మాజీ కార్పొరేటర్ దొడ్డ నగేష్, కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్, ఉమ్మనేని కృష్ణ, నూకల అభినవ్ రెడ్డి, తల్లూరి గంగాధర్, మొగిలిచర్ల సైదులు, చల్ల రామకృష్ణ రెడ్డి తదితరులు ఉన్నారు మరియు కాంగ్రెస్ పార్టీ డివిజన్ నాయకులు, ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.





# గంగుల రాంబాయి కుటుంబ సభ్యులను పరామర్శించిన

## తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ జువ్వాడి నర్సింగరావు

**(నేషనలిస్ట్ వాయిస్) కోరుట్ల, మే 24:**

కోరుట్ల పట్టణానికి చెందిన సీనియర్ పాత్రికేయులు, న్యాయవాది గంగుల రాంగోపాల్ ఆయన సోదరులు గంగుల సత్యార్థ ప్రకాష్, రణధీర్ ల తల్లి గంగుల రాంబాయి శనివారం ఉదయం పరమపదించగా ఆదివారం వారి కుటుంబ సభ్యులను తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి జువ్వాడి నర్సింగ రావు పరామర్శించారు. ఆయన వెంట కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్, మెట్ పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రైసొద్దిన్, నాయకులు తెడ్డు విజయ్, రమేష్, పాత్రికేయులు కటుకం గణేష్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పలువురు పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణా ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళనం

**(నేషనలిస్ట్ వాయిస్) మే 24, పినపాక ప్రతినిధి.**

ఈరోజు బూర్గంపాడు మండలంలోని తెలంగాణ తొలి దశమలిదశ ఉద్యమంలో పాల్గొన్న తెలంగాణ ఉద్యమకారులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో పినపాక నియోజకవర్గం తెలంగాణ ఉద్యమ ఇన్చార్జి పోడియం నరేంద్రమరియు తెలంగాణ ఉద్యమకారుల బూర్గంపాడు మండల గౌరవ అధ్యక్షులు ఆధ్వర్యంలో తోడేటి సత్యనారాయణఈరోజు సారపాకలోని ప్రెస్ మీట్ కూడా పెట్టడం జరిగింది ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారులను గుర్తించినందుకు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతూ అలాగే త్వరలో జరగబోయే తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు విధి విధానాల గురించి తెలంగాణ ఉద్యమకారులకు తెలియజేయడం జరిగింది. ఇప్పటివరకు తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న వారిని గుర్తింపూ పై అనుమానాలను నివృత్తి చేయడం జరిగింది అలాగే ఈరోజు సమావేశంలో పాల్గొన్నవారు బీరెల్లి దుర్గారావు కాసర్ల దామోదర్ రెడ్డి కొక్కొండ ప్రసాద్ బా సిపోయిన మోహన్ రావు పారుపల్లి శ్రీనివాస్ దాసరి సాంబ శెనగ పుల్లారావు నల్లమోతు సురేష్ గుర్రాల సుదర్శన్ తదితరులు పాల్గొనడం జరిగింది.



# పల్లె గుండెల్లో పాగా వేస్తున్న తెలంగాణ రక్షణ సేన

## - బోథ్‌లో బాపురావు బలప్రదర్శనతో

## మారుతున్న రాజకీయ సమీకరణాలు












**ఆదిలాబాద్ జిల్లా మే 24 (నేషనలిస్ట్ వాయిస్)**

తెలంగాణ రాజకీయాల్లో కొత్త శక్తిగా ఎదుగుతున్న తెలంగాణ రక్షణ సేన ఇప్పుడు పల్లె రాజకీయాల్లో సంచలనంగా మారుతోంది. రాష్ట్రవ్యాప్తంగా "జెండా పండుగ" కార్యక్రమాలతో గ్రామాల్లోకి దూసుకెళ్తున్న ఈ పార్టీ, ముఖ్యంగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఊహించని స్థాయిలో ప్రజా మద్దతు కూడగడుతోంది. బోథ్ నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు ఆధ్వర్యంలో జరిగిన భారీ శక్తి ప్రదర్శన ఇప్పుడు రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది.

గ్రామ వీధులన్నీ గులాబీ జెండాలతో కళకళలాడగా, యువత నినాదాలతో బోథ్ మారుమోగింది. మహిళలు, గిరిజన యువకులు, రైతులు, పాత ఉద్యమకారులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. "తెలంగాణ కోసం పోరాడిన వారికే తెలంగాణపై హక్కు" అనే భావజాలంతో పార్టీ శ్రేణులు ప్రజల్లోకి వెళ్తుండటం కనిపించింది.

ప్రతి గ్రామంలో పార్టీ జెండా గద్దెల నిర్మాణం చేపడుతూ, గ్రామ స్థాయిలో బలమైన కమిటీలు ఏర్పాటు చేయాలని తెలంగాణ రక్షణ సేన నిర్ణయించింది. ఈ కార్యక్రమాలు కేవలం రాజకీయ ప్రదర్శనలు కాకుండా, గ్రామాల్లో పార్టీకి శాశ్వత స్థావరాలు ఏర్పాటు చేసే దిశగా ముందుకు సాగుతున్నాయని నాయకులు చెబుతున్నారు.

ఈ సందర్భంగా మాట్లాడిన మాజీ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ ఉద్యమ ఆత్మను మళ్లీ ప్రజల్లో రగిలించాల్సిన సమయం వచ్చిందని, ఉద్యమ ఫలాలు నిజమైన పేదలకు అందలేదని ఆయన అన్నారు. గిరిజనులు, బడుగు బలహీన వర్గాలు, నిరుద్యోగ యువత హక్కుల కోసం తెలంగాణ రక్షణ సేన పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు.

"ఇది కేవలం పార్టీ కాదుడ తెలంగాణ ఆత్మగౌరవ యాత్ర" అంటూ బాపురావు చేసిన వ్యాఖ్యలు కార్యకర్తల్లో జోష్ నింపాయి. బోథ్ నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో పార్టీని బలోపేతం చేయడానికి ప్రత్యేక కార్యాచరణ రూపొందించామని, త్వరలో భారీ స్థాయిలో ప్రజా సభలు నిర్వహిస్తామని వెల్లడించారు.

ఇటీవల వందలాది మంది యువ నాయకులు, గ్రామ స్థాయి కార్యకర్తలు తెలంగాణ రక్షణ సేనలో చేరడం పార్టీకి మరింత బలం చేకూర్చింది. బోథ్ ప్రాంతంలోనే 200 మందికి పైగా నాయకులు పార్టీలో చేరడం రాజకీయంగా చర్చనీయాంశమైంది. ఈ సందర్భంగా పార్టీ అధ్యక్షురాలు కవిత స్వయంగా కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించడం కార్యకర్తల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది.

ప్రస్తుతం గ్రామస్థాయిలో వేగంగా విస్తరిస్తున్న తెలంగాణ రక్షణ సేన, రాబోయే రోజుల్లో ప్రజా సమస్యలపై మరింత దూకుడుగా ఉద్యమాలు చేపట్టేందుకు సిద్ధమవుతోంది. రైతు సమస్యలు, గిరిజన భూముల పరిరక్షణ, నిరుద్యోగ సమస్య, గ్రామీణ అభివృద్ధి అంశాలపై ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

బోథ్‌లో మొదలైన "జెండా పండుగ" ఇప్పుడు ఇతర నియోజకవర్గాలకు విస్తరిస్తుండటంతో తెలంగాణ రాజకీయాల్లో కొత్త సమీకరణాలకు నాంది పలుకుతోందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. గ్రామాల్లో పెరుగుతున్న స్పందన చూస్తుంటే తెలంగాణ రక్షణ సేన రాబోయే రాజకీయాల్లో కీలక శక్తిగా మారే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.

# పాస్టర్ చింతాడ ఆనంద్ ఎస్సీ హోదా రద్దు ప్రకటనను నిరసిస్తూ నల్ల రిబ్బన్లతో నిరసన వ్యక్తం చేసిన దళిత క్రైస్తవ జేఏసీ


**బాపట్ల : మే 24 ( నేషనలిస్ట్ వాయిస్ )**

పాస్టర్ చింతాడ ఆనంద్ ఎస్సీ హోదాను రద్దు చేస్తున్నట్లు బాపట్ల జిల్లా కలెక్టర్ ప్రకటించడాన్ని నిరసిస్తూ ఆదివారం బాపట్ల పట్టణంలో దళిత క్రైస్తవ జేఏసీ తమ కళ్లకు నల్ల రిబ్బన్లు కట్టుకొని నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా దళిత జేఏసీ నాయకులు మాట్లాడుతూ.....బాపట్ల జిల్లా కలెక్టర్ చేసిన పాస్టర్ చింతాడ ఆనంద్ ఎస్సీ హోదా రద్దు ప్రకటన రాజ్యాంగం మీద జరిగిన దాడిగా భావిస్తున్నామన్నారు. ఈ రోజును దళిత క్రైస్తవుల హక్కులపై జరిగిన " చీకటి రోజు " గా పరిగణిస్తున్నామని తెలిపారు.భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి మత స్వేచ్ఛను కల్పించిందని,ఒక వ్యక్తి తన మతాన్ని మార్చుకున్న కారణంగా అతని సామజిక వాస్తవాలను, చారిత్రాకంగా ఎదుర్కోంటున్న వివక్షను పూర్తిగా నిరాకరించడం అన్యాయ మన్నారు.దళిత క్రైస్తవులు నేటికీ సామజిక,ఆర్ధిక, విద్యా రంగాల్లో వివక్షను ఎదుర్కోంటున్న వాస్తవాన్ని ప్రభుత్వం గుర్తించాలని అన్నారు.



సుప్రీం కోర్టు తీర్పులను కారణంగా చూపుతూ ఎస్సీ హోదా రద్దు చేయడం ద్వారా రాజ్యాంగ ఆత్మను దెబ్బతీసే ప్రయత్నం జరుగుతోందని తెలియ జేశారు.ఇది కేవలం ఒక వ్యక్తి సమస్య కాదని,దేశ వ్యాప్తంగా ఉన్న దళిత క్రైస్తవుల ఆత్మగౌరవానికి సంబంధించిన అంశమని తెలిపారు.ఈ ప్రకటనను మేము " చీకటి రోజు " గా పరిగణిస్తున్నామని చెప్పారు. రాజ్యాంగం ఇచ్చిన మత స్వేచ్ఛ హక్కును హరించే విధానాలను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు.కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు దళిత క్రైస్తవులకు న్యాయం జరిగేలా ప్రత్యేక చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.దళిత హక్కుల కోసం,రాజ్యాంగ పరిరక్షణ కోసం ప్రజాస్వామ్యబద్ధంగా పోరాటం కొనసాగుతుంని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బహుజన సమాజ్ పార్టీ బాపట్ల పార్లమెంట్ ఇంచార్జ్ గుదే రాజారావు,బీఎస్పీ జిల్లా కార్యదర్శి నల్లమోతు శామ్యూల్ జాన్సన్, కోశాధికారి ఏపూరి జోషఫ్,కోపూరి రాజారావు,దళిత నాయకులు నాయకులు బడుగు భరత్,కాంగ్రెస్ నాయకులు దోనేపూడి రవి,సీపీఐ నాయకులు దాసి నాగేశ్వరావు, కులవివక్ష పోరాట సమితి రాష్ట్ర కమిటీ నాయకులు కె.శరత్,క్రైస్తవ నాయకులు వేస్లీ,పనసాల తదితరులు పాల్గొన్నారు.

# సంస్కృతి నైతిక విలువల పెంపుకు ప్రత్యేక శిక్షణ అవసరం..


**దేవరకద్ర మే 24 నేషనలిస్ట్ వాయిస్**

భారతీయ సంస్కృతి నైతిక విలువల పెంపునకు ప్రత్యేక శిక్షణ ఎంతో అవసరం అని జిల్లా బిజెపి మాజీ కార్యదర్శి కొత్త కాపు నారాయణరెడ్డి, అన్నారు. 4 రోజు ఆదివారం మండల పరిధిలోని డోకూరు గ్రామ శివారులో ఉన్న తపవన్ పాఠశాల వద్ద సంస్కార శాల యాగ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు.తెలంగాణ రాష్ట్రంలోనే తొలిసారిగా దేవరకద్రలో నిర్వహిస్తున్న "సంస్కార శాల" ప్రత్యేక శిక్షణ తరగతులు విశేష ఆదరణ పొందుతున్నాయి. చిన్నారుల్లో భారతీయ సంస్కృతి, నైతిక విలువలు, ఆధ్యాత్మికత మరియు క్రమశిక్షణ పెంపొందించేందుకు చేపట్టిన ఈ కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది.శ్రీవత్స వైదిక్ ట్రస్ట్ ఆధ్వర్యంలో, పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ డోకుర్ పవన్ కుమార్ రెడ్డి సహకారంతో దేవరకద్రలోని తపోవన్ పాఠశాలలో ఆరు రోజులపాటు ఈ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారు. 09నుండి 17 సంవత్సరాల వయస్సు గల చిన్నారులకు యోగా, ప్రాణా యామం, శారీరక వ్యాయామాలు, ధంధ్యానం, మనోవికాసం, భారతీయ సంస్కృతి మరియు నైతిక విలువలపై ప్రత్యేక శిక్షణ అందిస్తున్నారు. చిన్నారులు ఉత్సాహంగా పాల్గొంటుండగా, తల్లిదండ్రుల నుంచి కూడా విశేష స్పందన లభిస్తోంది.ఈ సందర్భంగా కాశి, అయోధ్య వంటి ఆధ్యాత్మిక క్షేత్రాల నుంచి వచ్చిన విద్వాంసులు మాట్లాడుతూ.. నేటి సమాజంలో పిల్లలకు కేవలం విద్య మాత్రమే కాకుండా సంస్కారం కూడా అత్యంత అవసరమని పేర్కొన్నారు. సంస్కార శాల ద్వారా చిన్నారుల్లో మంచి అలవాట్లు, క్రమశిక్షణ, దేశభక్తి, ఆధ్యాత్మిక భావనలు పెంపొందుతాయని తెలిపారు.భవిష్యత్ తరాలకు భారతీయ సంస్కృతి పరిరక్షణ ఎంతో అవసరమనే ఉద్దేశంతో నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాల నుంచి 70 మంది విద్యార్థులు పాల్గొన్నట్లు నిర్వాహకులు తెలిపారు. దేవరకద్రలో ప్రారంభమైన ఈ సంస్కార శాల రాష్ట్రవ్యాప్తంగా ఆదర్శంగా నిలుస్తుందని స్థానిక ప్రజలు అభిప్రాయ పడుతున్నారు. తదితరులు పాల్గొన్నారు.

# పంట కాలువలను పరిరక్షించుకోవాల్సిన భాధ్యత ప్రతి ఒక్కరిది

## - ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్




**తాడేపల్లిగూడెం ప్రతినిధి మే 24 (నేషనలిస్ట్ వాయిస్)**

పంట కాలువలను పరిరక్షించు కోవాల్సిన భాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, ఇందుకు ప్రజలు కూడా పూర్తి సహకారం అందించాలని ప్రభుత్వ విప్, శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీని వాస్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. పెంటపాడు మండలంలోని పడమర విప్పర్రు గ్రామంలో బక్లిస్ డ్రైన్ పూడిక తీత కార్యక్రమానికి ఆయన ఆదివారం ప్రారంభోత్సవం చేశారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ మాట్లాడుతూ పంట కాలువలు, మురుగు బోదెలు వంటి వాటిని ఎవరికి వారు ఆక్రమిస్తే నీటి పారుదల వ్యవస్థ నాశనమవుతుందని, వందలాది ఎకరాల పొలాలు నీటమునిగి రైతులు ఆర్థికంగా నష్టపోతారని చెప్పారు. తాత్కాలిక పరిహారం ఇవ్వటంకంటే సమస్యను శాశ్వతంగా పరిష్కరించ డానికి కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతతో ఉంటూ పంట కాలువలను పరి రక్షించుకోవాలని సూచించారు. ఎవరైనా కాలువలను ఆక్రమించి రైతులకు ఇబ్బందులకు గురిచేస్తే ఎవరినీ ఉపేక్షించేది లేదని హెచ్చరిం చారు. అక్రమణలను పూర్తి స్థాయిలో తొలగించాలని అధికారులను ఆదేశిం చారు. నియోజకవర్గానికి చివరినున్న పడమర విప్పర్రు పంట కాల్వల అక్రమణల కారణంగా తరచుగా ముంపునకు గురవుతుందని అన్నారు. ఈ సమస్య పరిష్కారంలో భాగంగా రూ.40 లక్షల అంచనా వ్యయంతో 7 కిలోమీటర్ల పొడవున బక్లిస్ డ్రైన్ లో పూడిక తొలగింపు పనులను ప్రారంభించటం ఆనంద దాయకమని తెలిపారు. పనులను అత్యంత నాణ్యతా ప్రమాణాలతో త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశిం చారు. వర్షాలు ప్రారంభమయ్యే లోపు పూడిక తీత పూర్తి కాకపోతే ప్రయోజనం ఉండదన్నారు. పూడిక తీత ద్వారా తవ్విన మట్టిని ఎవరికి అవసరమైనా తీసుకువెళ్ళవచ్చన్నారు. గ్రామంలో పూర్తిస్థాయిలో ముంపు నివారణకు పంది కోడు డ్రైన్ ను కూడా ఆదునికీకరించాల్సి ఉందని, ఈ అంశంపై ఉంగుటూరు శాసన సభ్యులు పత్సమట్ల ధర్మ రాజు, మంత్రి నిమ్మల రామానాయుడు, పశ్చిమ గోదావరి జిల్లా ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ మురళి కృష్ణంరాజులతో చర్చించామని తెలిపారు. త్వరలోనే నిధులు మంజూరవుతాయని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కట్టిపోయిన వెంకటలక్ష్మి, పసల అచ్యుతం, మైలవరపు పెద్దబాబు, పాలూరు వెంకటేశ్వరరావు, పసల కొండ, మద్దాల మణికుమార్, గట్టెం నాని, పాతూరి రాంప్రసాద్ చౌదరి, పసుమర్తి రామ్ లక్ష్మణ్, వాడపల్లి సుబ్బరాజు, శంకు హరి, పసల శ్రీకృష్ణ, కందులపాటి బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మడిపల్లి అగ్నిప్రమాద బాధిత గౌడ కుటుంబాలను వెంటనే ఆదుకోవాలి

## - ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

**హుజురాబాద్/ జమ్మికుంట మే 24 (నేషనలిస్ట్ వాయిస్)**





జమ్మికుంట మండలం మడిపల్లి గ్రామంలో జరిగిన అగ్నిప్రమాదంలో ఈతవనం, తాటివనం పూర్తిగా దగ్ధమై గౌడ సోదరులు తీవ్రంగా నష్టపోయిన ఘటనపై హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఈరోజు సంఘటన స్థలాన్ని సందర్శించి పరిశీలించారు.ఈ సందర్భంగా బాధిత కుటుంబాలతో మాట్లాడిన ఎమ్మెల్యే, జరిగిన నష్టంపై ఆవేదన వ్యక్తం చేశారు. అగ్నిప్రమాదం కారణంగా జీవనాధారం కోల్పోయిన గౌడ కుటుంబాలను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని అన్నారు.బాధితులకు తక్షణ నష్టపరిహారం అందించాలంటూ జిల్లా కలెక్టర్ తో ఎమ్మెల్యే ఫోన్‌లో మాట్లాడి పరిస్థితిని వివరించారు. అలాగే ఎక్సైజ్ సీఐ గారితో కూడా మాట్లాడి సంబంధిత శాఖల ద్వారా బాధిత కుటుంబాలకు వెంటనే సహాయం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వం మానవతా దృక్పథంతో స్పందించి గౌడ సోదరులకు తగిన ఆర్థిక సహాయం అందించాలని ఎమ్మెల్యే డిమాండ్ చేశారు. బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని, వారికి న్యాయం జరిగే వరకు తమ పోరాటం కొనసాగుతుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

# నేషనల్ హ్యూమన్ రైట్స్ జస్టిస్ కమిషన్ ఆధ్వర్యంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థినికి సన్మానం..

**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా మే 24(నేషనలిస్ట్ వాయిస్ న్యూస్)**


కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ పట్టణంలోని పెట్రోల్ పంప్ ఏరియా చెందిన మల్లెపల్లి అంజలి ప్రస్తుతం ఫాదర్ కొలంబో మెడికల్ కాలేజ్ వరంగల్ నందు కార్డియాలజీ(సి వి టి )మొదటి సంవత్సరం సంవత్సరంలో విడుదలైన ఫలితాలలో కాలేజీ స్థాయిలో మొదటి ర్యాంకును అలాగే రాష్ట్ర స్థాయి కాళోజి నారాయణరావు యూనివర్సిటీ స్థాయిలో తృతీయ ర్యాంకును సాధించినందుకు గాను నేషనల్ హ్యూమన్ రైట్స్ జస్టిస్ కమిషన్ ఆధ్వర్యంలో సన్మానించడం జరిగింది ఈ సందర్భంగా నేషనల్ హ్యూమన్ రైట్స్ జస్టిస్ కమిషన్ సభ్యులు గాడి పెల్లి వెంకటేష్, మాచర్ల శ్రీనివాస్ మాట్లాడుతూ ముందు ముందు కూడా ఇలాగే రాష్ట్రస్థాయి ర్యాంకుల సాధించాలని మంచి పేరును గుర్తింపును తీసుకురావాలని అభినందించారు ఈ కార్యక్రమంలో నేషనల్ హ్యూమన్ రైట్స్ జస్టిస్ కమిషన్ సభ్యులు మాచర్ల శ్రీనివాస్, సోనులే రమేష్, మందాడే బిక్షపతి,గడ్డం లక్ష్మి, సోనులే కవిత, దుర్గం సుజాత,మేక సాయి సంయుక్త. మందాడే అనసూర్య మరియు కుటుంబసభ్యులు పాల్గొన్నారు.




# రాష్ట్ర మంత్రుల వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న వరంగల్ పోలీస్ కమిషనర్

**ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మే 24 (నేషనలిస్ట్ వాయిస్ న్యూస్)**

ఆదివారం ఖమ్మం కలెక్టరేట్ నుంచి రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి మల్లు భట్టి విక్రమార్క, హైదరాబాద్ నుంచి రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, దనసరి అనసూయ సితక్క, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఉన్నతాధికారులతో రాష్ట్రం లో వరి ధాన్యం సేకరణ, రాష్ట్ర వ్యాప్తంగా కొనుగోలు కేంద్రాల పనితీరు, రైతులకు చెల్లింపులు, ధాన్యం రవాణా, గోదాముల నిల్వ సామర్థ్యంపై, ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా వచ్చే వారం నిర్వహించే మహిళా సంక్షేమ కార్య క్రమాల కార్యాచరణ ప్రణాళిక, ఏర్పాట్లపై నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ సీపీ క్యాంపు లో పాల్గొన్నారు.




# వ్యవసాయ పొలంలో వరి కొయ్యలు దగ్ధం

## - అప్రమత్తంగా స్పందించిన హసన్‌పర్తి పోలీసులు

ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మే 24 (నేషనలిస్ట్ వాయిస్ న్యూస్)

హనుమకొండ జిల్లా హసన్‌పర్తి మండలంలో ఆదివారం సాయంత్రం సుమారు 6:30 గంటల సమయంలో ఇండియన్ స్కూల్, విహాన్ స్కూల్ ముందు ఉన్న వ్యవసాయ పొలంలో వరి కొయ్యలకు అగ్ని అంటుకుని మంటలు చెలరేగాయి. ఘటనపై సమాచారం అందుకున్న హసన్‌పర్తి ఇన్స్పెక్టర్ ఏ. మహేందర్ వెంటనే పోలీస్ సిబ్బంది, బ్లూ కోట్స్ సిబ్బందితో కలిసి సంఘట నా స్థలానికి చేరుకుని స్థానికుల సహకారంతో మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. దీంతో పెద్ద అగ్నిప్రమాదం తప్పినట్లు అధికారులు తెలిపారు.ప్రస్తుతం మంటలు పూర్తిగా నియంత్రణలోకి వచ్చినట్లు పోలీసులు ధృవీకరించారు. అగ్నిప్రమాదానికి గల కారణాలపై ప్రాథమిక దర్యాప్తు కొనసాగుతోందని, అవసరమైతే సంబంధిత శాఖలతో సమన్వయం చేసి తదుపరి చర్యలు తీసు కుంటామని ఇన్స్పెక్టర్ ఏ. మహేందర్ తెలిపారు.

**ప్రజలకు సూచనలు:**

పొలాల వద్ద చెత్త, పొడి గడ్డి, ప్లాస్టిక్ వంటి సులభంగా మండే పదార్థాలు పేరుకు పోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పోలీసులు సూచించారు. అగ్ని ప్రమాదాలకు సంబంధించిన సమాచారం ఉంటే వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్‌కు 8712685015 లేదా 8712685124 అత్యవసర హెల్ప్‌లైన్ 100కు సమాచారం అందించాలని కోరారు.



# ప్రజావాణి కార్యక్రమం యథావిధిగా నిర్వహణ

## - ప్రజల సమస్యల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలి

## - జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి

ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మే 24 (నేషనలిస్ట్ వాయిస్ న్యూస్)



జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా స్థాయి, రెవెన్యూ డివిజన్ స్థాయిలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం/సోమవారం యథావిధిగా కొనసాగుతుందని జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు తమ సమస్యలు, వినతిపత్రాలతో ప్రజావాణి కార్యక్రమానికి హాజరై సంబంధిత అధికారులకు వివరాలు అందజేయవచ్చని పేర్కొన్నారు. ప్రజల నుంచి అందిన దరఖాస్తులను అధికారులు ప్రత్యేక దృష్టితో పరిశీలించి, సమస్యల సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా స్థాయి అధికారులు పాల్గొని ప్రజలు సమర్పించే వినతులను నేరుగా స్వీకరించి, శాఖల వారీగా సమీక్షించి పరిష్కార దిశగా చర్యలు చేపట్ట నున్నట్లు తెలిపారు.ప్రజలకు పారదర్శక, సమర్థ వంతమైన పరిపాలన అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, ప్రజావాణి కార్యక్రమాన్ని ఆ దిశగా మరింత సమర్థవంతంగా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.

# పటాన్‌చెరు కాంగ్రెస్ ఇంచార్జి కాట పై సొంత వదిన సంచలన ఆరోపణలు

## కాట కుటుంబ వివాదం సంచలనం

అమీన్పూర్ /(నేషనలిస్ట్ వాయిస్)



పటాన్‌చెరు కాంగ్రెస్ ఇంచార్జి కాట పై సొంత పటాన్‌చెరు కాంగ్రెస్ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్‌పై ఆయన వదిన కాట సునీత గౌడ్ తీవ్ర ఆరోపణలు చేశారు. దాడి ఆరోపణ: ఆస్తి పంపకాల గురించి చర్చించేందుకు పిలిచాక, కాట రాజేష్ గౌడ్‌పై దాడి చేశారని సునీత పేర్కొన్నారు. ఫిర్యాదు: కుటుంబ సభ్యుల ప్రాణాలకు ముప్పు ఉందని ఆరోపిస్తూ రామచంద్రాపురం ఏసీపీ శ్రీనివాస్ కుమార్‌ను కలిసి ఫిర్యాదు చేశారు.పితృసంబంధంపై వివాదం: కథనంలో రాజేష్ గౌడ్‌ను తన కూతుర్ల తండ్రి కాదంటూ చెప్పడం హాస్యాస్పదమని సునీత మండిపడ్డారు. డిఎన్ఏ పరీక్షకు సిద్ధం: నిజానిజాలు తేల్చేందుకు డిఎన్ఏ పరీక్షకు సిద్ధంగా ఉంటానని ఆమె ప్రకటించారు. సవాల్: కాట శ్రీనివాస్ గౌడ్‌ను కట్ట మైసమ్మ దేవాలయానికి పసుపు బట్టలు ధరించి రావాలని సవాల్ విసిరారు.

# అవినీతి, వివాదాలపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సీరియస్

## ఇద్దరు జనసేన ఎమ్మెల్యేలకు గట్టి వార్నింగ్!





అమరావతి: మే 24(నేషనలిస్ట్ వాయిస్)

జనసేన పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పార్టీ క్రమశిక్షణ, ప్రజాప్రతినిధుల ప్రవర్తనపై మరోసారి తన మార్క్ వ్యూహాన్ని అమలు చేశారు. ప్రభుత్వ ప్రతిష్టకు భంగం కలిగించేలా వ్యవహరిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని ఆయన స్పష్టం చేశారు. ఇటీవల ఇద్దరు జనసేన ఎమ్మెల్యేల చుట్టూ ముసురుకున్న వివాదాలపై పవన్ కళ్యాణ్ తీవ్రంగా స్పందించినట్లు తెలుస్తోంది. ఈ మేరకు సదరు ఎమ్మెల్యేలకు ఆయన గట్టి హెచ్చరికలు జారీ చేసినట్లు పార్టీ వర్గాల్లో ముమ్మరంగా చర్చ సాగుతోంది.

**పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజుపై ఆరా ..**

**నిధుల లెక్కలు తేలాల్సిందే !**

ఇటీవల పోలవరం నియోజకవర్గ ఎమ్మెల్యే చిర్రి బాలరాజుతో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఒక ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులు, నిధుల వినియోగంపై ఈ సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు.

**రూ. 147 కోట్ల నిధులపై సమీక్ష:**

పోలవరం నియోజకవర్గ పరిధిలోని అభివృద్ధి పనుల కోసం పంచాయతీరాజ్ శాఖ నుండి దాదాపు రూ. 147 కోట్ల భారీ నిధులను ప్రభుత్వం మంజూరు చేసింది. అయితే, ఈ నిధుల ఖర్చు, పనుల కేటాయింపుల్లో కొన్ని అవినీతి అక్రమాలు జరిగాయంటూ పవన్ కళ్యాణ్ దృష్టికి ఫిర్యాదులు వచ్చాయి. దీనిపై పవన్ కళ్యాణ్ ఎమ్మెల్యేను నిలదీసినట్లు సమాచారం.

**నెల రోజుల్లో చక్కదిద్దాలని అల్టిమేటం :**

కేవలం అవినీతి ఆరోపణలే కాకుండా, ఎమ్మెల్యే కుటుంబ సభ్యుల జోక్యం, వారి ప్రవర్తనపై స్థానికుల నుండి వచ్చిన ఫిర్యాదులపై కూడా పవన్ సీరియస్ అయ్యారు. "నాలుగు వారాల్లోగా (నెల రోజులు) అన్ని సమస్యలను చక్కదిద్దుకోవాలి. అధికారులతో సమన్వయం చేసుకుంటూ, ఎలాంటి అవినీతికి తావులేకుండా అభివృద్ధి పనులను పూర్తి చేయాలి" అని బాలరాజుకు పవన్ కళ్యాణ్ స్పష్టమైన గడువు విధించినట్లు తెలుస్తోంది.

**కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ సంచలన నిర్ణయం.. పవన్ కళ్యాణ్‌కు రాజీనామా లేఖ?**

మరోవైపు, కోడూరు నియోజకవర్గ జనసేన ఎమ్మెల్యే అరవ శ్రీధర్ వ్యవహారం పార్టీలో తీవ్ర కలకలం రేపుతోంది. ఆయనపై ఇటీవల కొన్ని లైంగిక వేధింపుల ఆరోపణలు రావడం సంచలనంగా మారింది. ఈ వివాదం పార్టీ ప్రతిష్టకు మచ్చ తెచ్చేలా ఉండటంతో అధిష్టానం దీన్ని తీవ్రంగా పరిగణించింది.

**వ్యక్తిగత కారణాలతో రాజీనామా!**

ఈ ఆరోపణల నేపథ్యంలోనే ఎమ్మెల్యే అరవ శ్రీధర్ తన పదవికి రాజీనామా చేయడానికి సిద్ధపడినట్లు వార్తలు వస్తున్నాయి. తనపై వచ్చిన ఆరోపణల నేపథ్యంలో, వ్యక్తిగత కారణాలను చూపుతూ ఆయన తన రాజీనామా పత్రాలను పార్టీ అధినేత పవన్ కళ్యాణ్‌కు సమర్పించినట్లు విశ్వసనీయ సమాచారం.

**కూటమి ప్రభుత్వంలో క్రమశిక్షణే ముఖ్యం:**



తమ ప్రభుత్వంలో అవినీతికి, నైతిక విలువల లోపానికి తావులేదని పవన్ కళ్యాణ్ మొదటి నుంచీ చెబుతున్నారు. సొంత పార్టీ ఎమ్మెల్యేలైనా సరే తప్పు చేస్తే వెనకేసుకొచ్చే ప్రసక్తే లేదని ఈ పరిణామాలు నిరూపిస్తున్నాయి. ఒకవైపు పోలవరం ఎమ్మెల్యేకు గడువు విధించడం, మరోవైపు కోడూరు ఎమ్మెల్యే రాజీనామా లేఖ సమర్పించడం లాంటి పరిణామాలు ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారాయి. ఈ ఇద్దరు ఎమ్మెల్యేల వ్యవహారంలో జనసేనాని తదుపరి చర్యలు ఎలా ఉండబోతున్నాయనేది ఇప్పుడు సర్వత్రా ఆసక్తికరంగా మారింది.

# కుక్కునూరులో విషాదం వడదెబ్బతో యువకుడు మృతి

## - కుటుంబానికి అండగా ఉన్న వ్యక్తి దూరం కావడంతో కన్నీరుమున్నీరవుతున్న భార్యాపిల్లలు

కుక్కునూరు, మే 24:(నేషనలిస్ట్ వాయిస్)

తీవ్రమైన ఎండలు ఒక కుటుంబంలో తీరని విషాదాన్ని నింపాయి. మండల పరిధిలోని తొండిపాక పంచాయతీ మిట్టగూడెం గ్రామానికి చెందిన నోముల వంశీకృష్ణ (35) ఆదివారం వడదెబ్బ తగిలి మృతి చెందాడు. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...మిట్టగూడెం గ్రామానికి చెందిన వంశీకృష్ణ జీవనోపాధి నిమిత్తం సరిహద్దు మండలమైన భూర్గంపాడులోని ఒక హోటల్‌లో వంట మాస్టర్‌గా పనిచేస్తున్నాడు. ఎప్పటిలాగే ఆదివారం మధ్యాహ్నం ఇంట్లో నుంచి బయలుదేరి హోటల్‌కు చేరుకున్నాడు. అయితే, ఎండ తీవ్రత వల్ల హోటల్‌కు వచ్చేసరికే తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు. హోటల్‌కు రాగానే తనకు కళ్ళు తిరుగుతున్నాయని, చెవుల నుంచి విపరీతంగా వేడి సెగలు వస్తున్నాయని తోటి కార్మికుడికి చెప్పాడు. దీంతో సహచర సిబ్బంది వెంటనే అతడిని పడుకోబెట్టి మజ్జిగ, నీరు అందించారు. కొద్దిసేపటికే వంశీకృష్ణ స్పృహ తప్పి పడిపోవడంతో ఆందోళన చెందిన సిబ్బంది తక్షణమే స్థానిక భూర్గంపాడు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ పరిస్థితి విషమించడంతో వైద్యుల సూచన మేరకు కుటుంబ సభ్యులు 108 అంబులెన్స్‌లో కొత్తగూడెం జిల్లా ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రికి తీసుకువచ్చే సమయానికే వంశీకృష్ణకు 108 డిగ్రీల తీవ్ర జ్వరం ఉంది. బ్రతికే అవకాశాలు 5 శాతమే ఉన్నాయని వైద్యులు తెలిపారు. అత్యవసర చికిత్స అందించినప్పటికీ ఫలితం లేకపోయింది. మృతుడికి భార్య, ఇద్దరు చిన్న పిల్లలు (పాప, బాబు) ఉన్నారు. ఇంటికి పెద్ద దిక్కుగా ఉన్న వంశీకృష్ణ అకాల మరణంతో ఆ కుటుంబం రోడ్డున పడింది. తండ్రి మృతదేహంపై పడి చిన్నారులు ఏడుస్తున్న తీరు అక్కడి వారిని కన్నీటి పర్యంతం చేసింది. గ్రామంలో తీవ్ర విషాద ఛాయలు అలముకున్నాయి. ఇటీవల పెరిగిన రికార్డు స్థాయి ఉష్ణోగ్రతలే ఈ మరణానికి కారణమని స్థానికులు భావిస్తున్నారు. మొదటగా మృతుడి కుటుంబ సభ్యులు కుక్కునూరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, వంశీకృష్ణ మధ్యాహ్నం



మిట్టగూడెం నుండి బయలుదేరినప్పటికీ, ఘటన జరిగిన ప్రాంతం భూర్గంపాడు పరిధిలోకి వస్తుందని, అక్కడే కేసు నమోదు చేయాలని కుక్కునూరు పోలీసులు సూచించారు. దీంతో కుటుంబ సభ్యులు భూర్గంపాడు పోలీసులను ఆశ్రయించారు. సమాచారం అందుకున్న భూర్గంపాడు పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించి, కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నారు.

# 270 వారాలుగా అలుపెరుగని అన్నదానం పేదల ఆకలి తీర్చుతున్న సంగెం చారిటబుల్ ట్రస్ట్









**ఆదిలాబాద్ జిల్లా మే 24 (నేషనలిస్ట్ వాయిస్)**

సంగెం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదిలాబాద్ పట్టణంలో ప్రతీ ఆదివారం నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమం విజయవంతంగా 270వ వారానికి చేరుకుంది. పేదల ఆకలి తీర్చాలనే లక్ష్యంతో ప్రారంభించిన ఈ సేవా కార్యక్రమం నిరంతరంగా కొనసాగుతూ పలువురి ప్రశంసలు అందుకుంటోంది.

ఈ ఆదివారం ఆదిలాబాద్ పట్టణం లోని ప్రయాణ ప్రాంగణంలో నిర్వహించిన బృహత్ అన్నదాన కార్యక్రమంలో వందలాది మంది నిరుపేదలకు భోజనం అందించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అంకొని ప్రాథమిక వైద్యాలయ హెల్త్ సూపర్వైజర్ శ్రీ బొమ్మత సుభాష్ హాజరై పేదలకు స్వయంగా అన్నదానం చేశారు. అనంతరం ట్రస్ట్ సభ్యుల సేవలను అభినందిస్తూ, సమాజంలో ఆకలితో ఉన్న వారికి ఆహారం అందించడం గొప్ప మానవతా సేవ అని కొనియాడారు.

ట్రస్ట్ అధ్యక్షులు, న్యాయవాది సుధీర్ కుమార్ సంగెం మాట్లాడుతూ, “పేదలకు ఒకపూట భోజనం అందించాలనే సంకల్పంతో ప్రారంభించిన ఈ కార్యక్రమం దాతల సహకారంతో విజయవంతంగా కొనసాగుతోంది. భవిష్యత్తులో కూడా సేవా కార్యక్రమాలను మరింత విస్తరిస్తాం” అని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మహేందర్ రెడ్డి, అంబయ్య, సలీమ్, రాజయ్య తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. పేదల కడుపు నింపుతూ మానవత్వాన్ని చాటుతున్న సంగెం చారిటబుల్ ట్రస్ట్ సేవలను స్థానిక ప్రజలు అభినందిస్తున్నారు.

# నేడు జిల్లా కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

- ప్రజా సమస్యల పరిష్కార వేదికకు ద్విచక్ర వాహనాలపై వచ్చే వారు తప్పనిసరిగా హెల్మెట్ పెట్టుకొని రావాలి

- “ మీ కోసం టోల్ ఫ్రీ హెల్ప్ లైన్ నంబర్ 1100 “ జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

- జిల్లా కలెక్టర్ డాక్టర్.వి.వినోద్ కుమార్

**బాపట్ల : మే 24 (నేషనలిస్ట్ వాయిస్)**



రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు బాపట్ల జిల్లా కలెక్టరేట్ లో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక,రెవెన్యూ సమస్యల పరిష్కారం కోసం రెవిన్యూ క్లినిక్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్.వి.వినోద్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.సోమవారం జిల్లా కలెక్టరేట్ లోని ప్రజా సమస్యల పరిష్కార వేదిక ( పీజీఆర్ఎస్ ) హాల్ నందు ఉదయం 9 గంటల నుండి 10 గంటల వరకు గతంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో వచ్చిన అర్జీల పరిష్కారంపై వివిధ శాఖల జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించడం జరుగుతుందని,అనంతరం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు ప్రజల నుంచి సమస్యల అర్జీలను స్వీకరించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు తప్పకుండా హాజరు కావాలన్నారు.అర్జీదారులు అందజేసిన అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా,లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి వీవవనిశీయిఎ.ఖజూ.స్త్రశీజ.అఅ వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చన్నారు.ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.ప్రజా సమస్యల పరిష్కార వేదికకు ద్విచక్ర వాహనాలపై వచ్చే వారు తప్పనిసరిగా హెల్మెట్ పెట్టుకొని రావాలన్నారు.నడవలేని,మంచాలకు పరిమితం అయి,అనారోగ్యంతో బాధపడుతున్న వారిని ఎవ్వరు కూడా ప్రజా సమస్యల పరిష్కార వేదిక ( పీజీఆర్ఎస్ ) కు తీసుకురాకండి అని సూచించారు.

# అమ్మవారిని దర్శించుకున్న తెదేపా నియోజకవర్గ ఇంచార్జ్ వలవల బాబ్జి

**తాడేపల్లిగూడెం ప్రతినిధి మే 24 (నేషనలిస్ట్ వాయిస్)**

తణుకు నియోజకవర్గ పరిధిలోని దువ్వ గ్రామంలో కొలువైన దానమ్మ అమ్మవారిని తాడేపల్లిగూడెం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్, భవన మరియు ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు చైర్మన్ వలవల మల్లికార్జునరావు (బాబ్జి) ఆదివారం దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అమ్మవారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ముందుగా ఆలయ కమిటీ సభ్యులు ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలకడంతోపాటు బాబ్జీని శాలువాతో ఘనంగా సత్కరించారు. వేద పండితుల ఆశీర్వాచనాలు అందుకున్నారు.ఈ కార్యక్రమంలో పరిమి రవికుమార్, గంధం సతీష్, పరిమి వెంకటేశ్వరరావు, చిటికెన శ్రీనివాస్, ముప్పిడి రమేష్, పుట్టా దివాకర్ తదితరులు పాల్గొన్నారు..



# దేవాలయ సిబ్బంది మనమరాలి జన్మదిన వేడుకలు..

**దేవరకద్ర మే 24నేషనలిస్ట్ వాయిస్**

దేవరకద్ర మండల కేంద్రంలో ఆదివారం రాత్రి స్థానిక ఈశ్వర వీరప్పయ్య స్వామి దేవస్థానంలో పనిచేస్తున్న సిబ్బంది జయమ్మ ఆంజనేయులు మనమ రాలు శ్రీనిధి, జన్మదిన వేడుకలను కుటుంబ సభ్యులు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనిధి తల్లిదండ్రులు అనిల్ స్వాతి, శ్రీనిధి తమ్ముడు శ్రీ వర్ధన్, తదితరులు పాల్గొన్నారు.




# పోలవరంలో నేడు ‘మహానాడు’ అత్యవసర సమావేశం

- శ్రేణులంతా తరలిరావాలి: టీడీపీ మండల అధ్యక్షుడు మంగిన వెంకటరమణ పిలుపు

**పోలవరం, మే 24 (నేషనలిస్ట్ వాయిస్):**



తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న “మహానాడు” కార్యక్రమ ఏర్పాట్లపై చర్చించేందుకు పోలవరం మండల పార్టీ ఆధ్వర్యంలో సోమవారం (మే 25) ఒక అత్యవసర సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు టీడీపీ మండల అధ్యక్షుడు మంగిన వెంకటరమణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కీలక సమావేశం సోమవారం ఉదయం 8:00 గంటలకు ఏపీ ట్రైకార్ చైర్మన్, పోలవరం నియోజకవర్గ ఇన్‌చార్జ్ బొరగం శ్రీనివాసులు నివాసంలో ప్రారంభం కానుంది.మహానాడు విజయవంతమే లక్ష్యంగా సాగనున్న ఈ సమావేశానికి మండలంలోని

**ప్రజాప్రతినిధులు, నాయకులు విధిగా హాజరు కావాలని పిలుపునిచ్చారు:**

పార్టీ ముఖ్య నాయకులు, అంకితభావం గల కార్యకర్తలు,మాజీ ఎంపీటీసీలు, జడ్పీటీసీలు,పంచాయతీ అధ్యక్షులు, వార్డు సభ్యులు,వివిధ హోదాల్లో సేవలు అందించిన పార్టీ సీనియర్ నాయకులు,క్లస్టర్ యూనిట్ సభ్యులు, బూత్ ఇన్‌చార్జులు పాల్గొనాలని పిలుపునిచ్చారు “రాబోయే మహానాడు కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా, విజయవంతంగా నిర్వహించడమే ఈ అత్యవసర సమావేశం యొక్క ముఖ్య ఉద్దేశం. దీనితో పాటు పార్టీ బలోపేతం, భవిష్యత్ కార్యాచరణ, గ్రామ స్థాయిలో పార్టీ పటిష్టతపై చర్చించి, నాయకులకు దిశా నిర్దేశం చేయడం జరుగుతుంది.“ అని మండల అధ్యక్షులు మంగిన వెంకటరమణ తెలియజేసారు అంతేకాకుండా ఉదయం 8:00 గంటలకే బొరగం శ్రీనివాసులు నివాసంలో అల్పాహార విందుతో ఈ సమావేశం ప్రారంభం కానుందని.. పార్టీ శ్రేణులంతా ఎటువంటి ఆలస్యం లేకుండా, ఖచ్చిత సమయానికి హాజరై సమావేశాన్ని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

# తాడేపల్లిగూడెం ఎయిర్ స్ట్రిప్ వాకర్స్ అసోసియేషన్ సమావేశం ఆదివారం ఉదయం అసోసియేషన్ భవనంలో జరిగింది

సమావేశానికి అసోసియేషన్ అధ్యక్షులు తిరుమళ్ళ సూరిబాబు అధ్యక్షత వహించారు. కార్యదర్శి శ్రీనివాస్ పూర్వాధ్యక్షులు రాగిరెడ్డి నాగవరప్రసాద్ ఉపాధ్యక్షులు పరశు రామయ్య , వాకర్స్ గవర్నర్ మూర్తి , ప్రసాదు , మకా శ్రీనివాస్ , పెరికల కొండబాబు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా రోహిణి కార్తీ మాసంలో తీసుకోవలసిన చర్యల గురించి ప్రముఖ ఆయుర్వేద నిపుణులు కంచర్ల నరసింహ వివరించారు.ఎండ తీవ్రతను వడ దెబ్బ నుంచి కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరూ ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు.జాజికాయ ,జాపత్రి ,యాలుక కాయ , లవంగాలు, దాల్చిన చెక్క , పచ్చ కర్పూరం స్పూను చొప్పున మిక్సీలో వేసి ఈ మిశ్రమాన్ని రోజుకు ఒక స్పూన్ చొప్పున నీళ్లలో కలిపి సేవించడం ద్వారా వేసవి ఇబ్బందుల నుంచి ప్రతి మనిషికి ఉపశమనం లభిస్తుందని ఆయుర్వేద నిపుణులు కంచర్ల నరసింహారావు తెలిపారు.




# అపూర్వం..పూర్వ విద్యార్థుల సమ్మేళనం

## - పాత జ్ఞాపకాలను నెమరు వేసుకున్న విద్యార్థులు..

**దేవరకద్ర మే 24 నేషనలిస్ట్ వాయిస్**

నియోజకవర్గ పరిధిలో కౌకుంట్ల మండల కేంద్రంలోని జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో 2010-11 ఏడాదిలో పదవ తరగతి పూర్తి చేసిన పూర్వ విద్యార్థులు ఆదివారం దేవరకద్ర మండల పరిధిలోని లక్ష్మీ పల్లి సమీపంలో ఉన్న భవాని రిసార్టులో పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. పూర్వ విద్యార్థుల సమ్మేళనం భాగంగా సరస్వతి విగ్రహాలకు పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం 10 విద్యార్థులకు పాఠాలు బోధించి స్వర్గస్తులైన గణిత శాస్త్ర ఉపాధ్యాయులు నాగేందర్, మరణించడంతో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం పూర్వ విద్యార్థులకు పాఠాలు బోధించిన ఉపాధ్యాయులను శాలువాతో సన్మానించి జ్ఞాపికను అందజేశారు. అనంతరం పూర్వ విద్యార్థులు పాఠశాలలో చదివిన రోజులను గుర్తు చేసుకొని నెమరు వేసుకున్నారు. ప్రస్తుతం జీవితంలో తాము చేస్తున్న అంశాలను ఉపాధ్యాయులకు వివరించారు. పూర్వ విద్యార్థులు కొన్ని ఏళ్ల తర్వాత కలుసుకోవడం చాలా సంతోషంగా ఉందని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రామలింగం ఉపాధ్యాయులు రాజశేఖర్, సతీష్, రాములు, కొండన్న, సల్మాన్ రాజు, నీలిమ, ప్రసన్న, అరుణ జ్యోతి, శ్రీనివాసులు ,పాల్గొన్నారు.



# వడదెబ్బ తగిలి వ్యక్తి మృతి

**బాపట్ల : మే 24 (నేషనలిస్ట్ వాయిస్)**



వడదెబ్బ తగిలి ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన బాపట్ల పట్టణంలోని శృంగారపురంలో చోటు చేసుకుంది.స్థానికుల వివరాల ప్రకారం బాపట్ల పట్టణం శృంగారపు రానికి చెందిన చొప్పకట్ల రాఘవయ్య ( 46 )ఎలక్ట్రీకల్ పని చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు.రోజువారి పనుల్లో భాగంగా శనివారం పట్టణంలో పనులకు వెళ్ళాడు.ఇటీవల ఎండల తీవ్రత అధికంగా ఉండటంతో ఎండ వేడికి తాళలేక పనిచేస్తున్న సమయంలోనే వడదెబ్బకు గురయ్యాడు.పని ముగించుకొని సాయంత్రం ఇంటికి వచ్చి సేద తీరుతున్న సమయంలో తీవ్ర అస్వస్థతకు గురై అక్కడికక్కడే మృతి చెందాడు.

# దళిత రత్నఅవార్డు గ్రహీతకు ఘన సన్మానం

**ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మే 24 (నేషనలిస్ట్ వాయిస్ న్యూస్)**

డాక్టర్ బాబు జగ్జీవన్ రావ్-అంబేద్కర్ జయంతి ఉత్సవాలు-2026 కమిటి తెలంగాణ రాష్ట్ర ఎసి, ఎస్టీ దివ్యాంగుల కమిటీ చైర్మన్ అద్లూరి లక్ష్మణ్ అధ్యక్షతన నిర్వహించిన ఉత్సవాల కమిటి హనుమ కొండ జిల్లా హసన్ పర్తి మండలం ఎల్లాపూర్ గ్రామం ఎర్ర. ప్రకాష్ చేసిన సామాజిక సేవలను గుర్తించి దళిత రత్న అవార్డు ప్రకటించడం జరిగింది. ఈ సందర్భంగా 1988-89 బ్యాచ్ 10వ తరగతి పూర్వ విద్యార్థులు కోడం. బిక్షపతి ఆధ్వర్యంలో ఆదివారం దళితరత్న అవార్డు గ్రహీత ఎర్ర ప్రకాష్ ను శాలువ బొకేతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా భోగి. సుధాకర్ మాట్లాడుతూ యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా, హనుమ కొండ జిల్లా కాంగ్రెస్ ఎస్ సి సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా పార్టీకి సేవలు అందిస్తు, సామాజిక కార్యక్రమాలు చేయడం అభినందనీయమని,ప్రకాష్ కు దళితరత్న అవార్డు రావడం మన 1988 -89 10వ తరగతి బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థులకు దక్కిన గౌరవమని అన్నారు. దళిత రత్న అవార్డు గ్రహీత ఎర్ర ప్రకాష్ మాట్లాడుతూ ఆస్కీ సంస్థ కమిషన్ ద్వారా ఎల్లాపూర్ గ్రామంలో 30 మరుగుదొడ్లు గ్రామ పెద్దల సహకారంతో ఎస్ఆర్ఎస్పి కాలువ ద్వారా చెరువులోకి నీటిని, గ్రామంలో లైబ్రరీ ఏర్పాటు, సత్యసాయి సేవ ట్రస్టు ద్వారా ప్రభుత్వ పాఠశాలకు వాటర్ ప్లాంట్, ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు కంప్యూటర్ విద్యను ఉచితంగా అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ



కార్యక్రమంలో మాజీ సర్పంచులు పాడి రామకృష్ణారెడ్డి, దేవన బోయిన కుమారస్వామి, మాజీ సింగిల్ విండో వైస్ చైర్మన్, ఎర్ర రామస్వామి, మాజీ సింగల్ విండో మెంబర్ రేణికుంట్ల చిరంజీవి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోలి వెంకట రంగారెడ్డి, కోడం బిక్షపతి,వెలి సోజు కిష్టయ్య , పొన్నోజు రాజ్ కుమార్ మండల ప్రజా పక్షం రిపోర్టర్ ఎర్ర కుమారస్వామి పాల్గొన్నారు.

# శాప్ చైర్మన్ రవినాయుడుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన గన్నిన సురేంద్రనాథ్ చౌదరి

**పోలవరం:మే 24(నేషనలిస్ట్ వాయిస్)**

రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ (శాప్) చైర్మన్ అనిమిని రవినాయుడు జన్మదినాన్ని పురస్కరించుకొని ఏలూరు జిల్లా పోలవరం నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు గన్నిన సురేంద్రనాథ్ చౌదరి ఆయనకు హృదయపూర్వక పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సురేంద్రనాథ్ చౌదరి మాట్లాడుతూ... తెలుగుదేశం పార్టీ బలోపేతానికి, యువతను క్రీడల వైపు ప్రోత్సహించడంలో రవినాయుడు అందిస్తున్న సేవలు అభినందనీయమన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్‌ల నమ్మకాన్ని నిలబెడుతూ రాష్ట్రంలో క్రీడా రంగాన్ని ఆయన మరింత ముందుకు తీసుకెళ్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే రవినాయుడు భగవంతుని ఆశీస్సులతో నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని, భవిష్యత్తులో ఆయన మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని సురేంద్రనాథ్ చౌదరి ఆకాంక్షించారు. రవినాయుడుకు శుభాకాంక్షలు తెలిపిన వారిలో నియోజకవర్గ తెలుగు యువత నాయకులు మరియు కార్యకర్తలు ఉన్నారు.




# సిరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇంధన పొదుపుపై అవగాహన కార్యక్రమం

**దేవరకద్ర మే 2 4నేషనలిస్ట్ వాయిస్**

దేవరకద్రలో నిర్వహించిన హిందూ సమ్మేళనం వేదికగా, ఇంధన పొదుపుపర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా సిరి ఫౌండేషన్ ఫౌండర్స్ ఆధ్వర్యంలో గ్రామంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా సిరి ఫౌండేషన్ ఫౌండర్స్ విజయ్ జంగు ప్రవీణ్ బాదం మాట్లాడుతూ ఈ సమ్మేళనానికి విచ్చేసిన ప్రజలకు అవగాహన కరపత్రాలను పంపిణీ చేస్తూ కింది ముఖ్య విషయాలను వివరించాము:అవసరమైతేనే వాహనం వాహనాల వాడకాన్ని తగ్గించి, అవసరమైనప్పుడే ఇంధనాన్ని ఉపయోగించాలి అని ఆయన అన్నారు.నడక/సైకిల్ ఉత్తమం తక్కువ దూర ప్రయాణాలకు నడక లేదా సైకిళ్లను అలవాటు చేసుకోవాలి అని ఆయన కోరారు. సంస్థ సలహాదారులు నందురాఘవేంద్ర కోటేశ్వర్ పర్యవేక్షణలోవిజయవంతంగా జరిగింది. సహకరించిన దేవరకద్ర ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలిపారు.




# యలమంచిలి శ్రీధర్ కుమార్తె జన్మదిన వేడుకలు ముఖ్య అతిథిగా పాల్గొన్న వర్ల చైతన్య, వై.వి.బి. రాజేంద్రప్రసాద్

**విజయవాడ (నేషనలిస్ట్ వాయిస్), మే 24:**

ఎన్టీఆర్ జిల్లా పమిడిముక్కల మండలం గురజాడ గ్రామంలో యలమంచిలి శ్రీధర్ కుమార్తె జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో పామర్రు నియోజకవర్గ ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా సోదరుడు వర్ల చైతన్య, మాజీ ఎమ్మెల్సీ వై.వి.బి. రాజేంద్రప్రసాద్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. గురజాడ గ్రామంలోని యలమంచిలి శ్రీధర్ నివాసంలో ఏర్పాటు చేసిన ఈ జన్మదిన వేడుకలకు నియోజకవర్గ ప్రముఖులు, కూటమి నాయకులు భారీగా తరలివచ్చారు. జన్మదినం జరుపుకుంటున్న బాలికను ముఖ్య అతిథులు వర్ల చైతన్య, వై.వి.బి. రాజేంద్రప్రసాద్ ప్రత్యేకంగా అభినందించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు పాల్గొన్న వారిలో వీరపనేని శివరామ్ (తోట్లవల్లూరు మండల పార్టీ అధ్యక్షులు), స్థానిక సీనియర్ నాయకులు, కూటమి అనుబంధ విభాగాల ప్రతినిధులు,పెద్ద సంఖ్యలో పార్టీ కార్యకర్తలు, గ్రామ ప్రముఖులు వేడుకలకు వచ్చిన అతిథులకు యలమంచిలి శ్రీధర్ కుటుంబ సభ్యులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కూటమి నాయకులు, కార్యకర్తల సందడితో గురజాడ గ్రామంలో పండగ వాతావరణం నెలకొంది.



# కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి సేవలో శాప్ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి - విజయ్ నాయక్

**పోలవరం, మే 24 (నేషనలిస్ట్ వాయిస్):**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాణిపాకంలోని శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారిని రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ (శాప్) డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి తన కుటుంబ సభ్యులతో కలిసి ఆదివారం దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న శాప్ డైరెక్టర్ జగదీశ్వరి, విజయ్ నాయక్ దంపతులకు ఆలయ అధికారులు, అర్చకులు ఆలయ మర్యాదలతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం వారు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శనానంతరం అర్చకులు వారికి వేద ఆశీర్వచనం అందించి, తీర్థ ప్రసాదాలను అందజేశారు. స్వామి వారి దర్శనం అనంతరం కొవ్వాసు జగదీశ్వరి మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో క్రీడల సమగ్ర అభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తోందని ఈ సందర్భంగా ఆమె కొనియాడారు.అలాగే "రాష్ట్రంలోని క్రీడాకారులకు అన్ని విధాలా అండగా ఉంటూ, క్రీడా రంగాన్ని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది. రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో సుభిక్షంగా ఉండాలని ఆ విఘ్నేశ్వరుడిని ప్రార్థించాను." అని కొవ్వాసు జగదీశ్వరి, శాప్ డైరెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు, స్థానిక కూటమి నాయకులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.



# నందమూరులో ఉచిత మెగా వైద్య శిబిరం

**తాడేపల్లిగూడెం ప్రతినిధి మే 24 (నేషనలిస్ట్ వాయిస్)**

తాడేపల్లిగూడెం మండలంలోని నందమూరు గ్రామంలో జనసేన, రక్ష భారత్ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఫ్యాబ్ ఆసుపత్రి సహకారంతో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ప్రముఖ వైద్యుడు వెంకట్ సుమారు 200 మందికి వైద్య సేవలు అందించతంతోపాటు మందులను ఉచితంగా పంపిణి చేశారు, ఈ సందర్భంగా వైద్యాధికారి వెంకట్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల సౌకర్యార్థం నిర్వహిస్తున్న వైద్య శిబిరాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రజలకు సేవలందించాలని తన తండ్రి డాక్టర్ పి. ఎల్. వి. ప్రసాద్ నుంచి వారసత్వంగా నేర్చుకున్నానని, ఆయన స్ఫూర్తితోనే వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని వివరించారు. అనంతరం జనసేన మండల అధ్యక్షుడు అడపా ప్రసాద్, జనసేన నాయకులు దార్లంక రాము, అరసాల వీర వెంకట సత్యనారాయణ, చిలకా శ్రీను, అరసాల వర ప్రసాద్ తదితరులు వైద్యాధికారి వెంకట్ ను ఘనంగా సత్కరించారు.



# అనిమిని రవినాయుడుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి

**పోలవరం, మే 24 (నేషనలిస్ట్ వాయిస్):**

ఆంధ్రప్రదేశ్ క్రీడాప్రాధికార సంస్థ (శాప్) చైర్మన్ అనిమిని రవినాయుడుకు స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్, పోలవరం నియోజకవర్గ టీడీపీ నాయకురాలు కొవ్వాసు జగదీశ్వరి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. తిరుపతిలోని రవినాయుడు నివాసంలో ఆమె వారిని మర్యాదపూర్వకంగా కలిసి, పుష్పగుచ్ఛం అందించి పుట్టినరోజు శుభాకాంక్షలు అందజేశారు. ఈ సందర్భంగా కొవ్వాసు జగదీశ్వరి మాట్లాడుతూ... రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశయాలకు, యువనేత నారా లోకేష్ ఆలోచనలకు అనుగుణంగా నడుస్తూ, రాష్ట్రంలోని యువతకు భరోసానిస్తున్న ప్రియతమ యువ నాయకులు రవినాయుడు అని కొనియాడారు. ఆయన నేతృత్వంలో రాష్ట్ర క్రీడారంగం మరింత ముందుకు దూసుకుపోతుందని ఆకాంక్షించారు.అలాగే రవినాయుడు మరెన్నో ఇలాంటి జన్మదిన వేడుకలు జరుపుకుంటూ, నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆమె ఆకాంక్షించారు.



# ఆంజనేయ స్వామి ఆలయాన్ని సందర్శించిన ధార్మిక రాష్ట్ర జాయింట్ డైరెక్టర్ గోపాల కిషన్ రావు..

**దేవరకద్ర మే 24నేషనలిస్ట్ వాయిస్**

మహబూబ్నగర్లో శనివారం సాయంత్రంజరిగిన భారీగా గాలులు వర్షం పడి బీభత్సం చేసినది. మహబూబ్నగర్ అతలాకుతలమైనది. అనేక స్తంభాలు చెట్లు కూలిపోయినవి, పురాతన దేవాలయం అప్పన్నపల్లి ఆంజనేయ స్వామి దేవాలయం లో శివాలయ గరుడ స్తంభం పై చెట్టు కూలి పడడంతో గరుడ స్తంభం శిథిలమైంది దేవాలయానికి ఎలాంటి నష్టం జరగనప్పటికీ గరుడ స్తంభం శిథిలమవ్వడం విషాదకరం పూజారితో కలిసి ఆదివారంధార్మిక సెల్ రాష్ట్ర జాయింట్ డైరెక్టర్ గోపాల కిషన్ రావు సందర్శించి జరిగిన సంఘటన పర్యవేక్షించి తిరిగి ప్రతిష్టాపన గురించి మాట్లాడడం జరిగినది.





# మూడు అక్రమ ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

**చిట్యాల, మే 24 (నేషనలిస్ట్ వాయిస్)**

చిట్యాల మండల పరిధిలో. కాల్వపెల్లి మానేరు వాగు నుండి భూపాలపల్లి వైపు ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న పంబల రాంబాబు. నాగవత్ రవీందర్ బోయిని ప్రసాద్ ట్రాక్టర్లను శనివారం రాత్రి పోలీసులు పట్టుకొని కేసు నమోదు చేసినట్టు తెలిపారు చిట్యాల ఎస్ఐ పోచంపల్లి సతీష్ తన సిబ్బందితో కలిసి శనివారం రాత్రి తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో నేరేడుపల్లి మరియు వేషాలపల్లి గ్రామాలకు చెందిన మూడు ట్రాక్టర్లు మానేరు వాగు నుండి ఎటువంటి అనుమతి లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను సీజ్ చేసి, స్టేషన్‌కు తరలించినట్లు ఎస్ఐ తెలిపారు.ఈ సందర్భంగా ఎస్ఐ సతీష్ మాట్లాడుతూ.. "ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా, అనుమతులు లేకుండా ఇసుకను రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవు. అక్రమ రవాణాకు పాల్పడే వారు తమ తీరు మార్చుకోవాలి, లేని పక్షంలో క్రిమినల్ కేసులు నమోదు చేయడంతో పాటు వాహనాలను జప్తు చేస్తాం" అని హెచ్చరించారు.



# తమిళనాడు ఉన్నత విద్యాశాఖ మంత్రిని కలిసిన ఎమ్మెల్యే!! డిసిసి చీఫ్ శివ సేన రెడ్డి!!

**(నేషనలిస్ట్ వాయిస్) వనపర్తి జిల్లా ప్రతినిధి**

తమిళనాడు రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ మంత్రి "విశ్వనాథన్ పెరుమాళ్ "ని మర్యాదపూర్వకంగా కలిసిన వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ఏఐసీసీ సెక్రటరీ, తమిళనాడు రాష్ట్ర మధురై జిల్లా మేలూరు నియోజకవర్గం ఎమ్మెల్యే, రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ మంత్రి విశ్వనాథన్ పెరుమాళ్ ఆదివారం హైదరాబాద్ వచ్చిన సందర్భంగా వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సత్కరించి అభినందనలు తెలియజేశారు ఈ సందర్భంగా వారు పలు అంశాలపై మాట్లాడుకున్నారు కార్యక్రమంలో రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్, వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శివసేనరెడ్డి , ఉపాధ్యక్షులు సాయి చరణ్ రెడ్డి ,పాల్గొన్నారు



# మహనీయుల ఆశయాలను కొనసాగిద్దాం బీసీ ఎమ్మెల్యేలను గౌరవిద్దాం

## - బీసీ రాజ్యాన్ని సాధిద్దాం -అఖిలపక్ష ఐక్యవేదిక వనపర్తి జిల్లా

**(నేషనలిస్ట్ వాయిస్) వనపర్తి జిల్లా ప్రతినిధి**

నేడు ఉదయం మర్రికుంట లోని ఆయన సమాధి దగ్గర అఖిలపక్ష ఐక్యవేదిక, టిడిపి, డీ.ఎస్.పి, బి.ఎస్.పి, కాంగ్రెస్, బి ఆర్ ఎస్ , ప్రజా సంఘాల నాయకులుచే ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఐక్యవేదిక అధ్యక్షుడు డా సతీష్ యాదవ్ మాట్లాడుతూ, అప్పట్లో చిన్నగా ఉన్న వనపర్తి నియోజకవర్గాన్ని నీతివంతంగా అభివృద్ధి చేసిన నాయకుడు జయరాములు ని వనపర్తికి పాలకేంద్రం, కోర్టు, బస్టాండు సాధించిన వ్యక్తి జయరాములు ని, వనపర్తికి డిగ్రీ కళాశాల స్థాపించి విద్యాపర్తి చేసిన వ్యక్తిగా రికార్డ్ సాధించాడని కొనియాడారు. గాయకుడు రాజా రామ్ ప్రకాష్ బృందం పాటలు పాడి అలరించారని, ముఖ్య అతిథులుగా బీసీ, ఎస్సీ, ఎస్టీ, రాష్ట్ర కార్యదర్శి రాము యాదవ్, డీఎస్పీ అధ్యక్షుడు రామకృష్ణ మహారాజ్, టిడిపి నాయకులు ఆవుల శీను, చిన్నయ్యా యాదవ్, సాహితీ కళావేదిక అధ్యక్షుడు శంకర్ గౌడ్, కిరణ్ కుమార్, బీఎస్పీ కంటెస్టెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి మైబూస్, గంధం నాగరాజు, దేవన్న నాయుడు తదితరులు జయ రాములు గురించి మాట్లాడిన వారిలో ఉన్నారు. ఈ కార్యక్రమంలో జయ రాములు కుటుంబ సభ్యులు, వనపర్తి నియోజకవర్గం బీసీ నాయకులు చీర్ల చందర్, మాజీ కౌన్సిలర్ కృష్ణ బాబు, కాంగ్రెస్ నాయకులు బొంబాయి బాలకొండయ్య, సమద్, వెంకటేశ్వర్లు, టిడిపి పట్టణ అధ్యక్షులు కాగితాల లక్ష్మయ్య, యాదవ ఉద్యోగ సంఘం ప్రధాన కార్యదర్శి గురు రాజ్ యాదవ్, విజేత రాములు, గంధం బాలరాజు, పి ఈ టి మురళి , శివకుమార్, నాగరాజు, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.





# జర్నలిస్టుల హక్కుల రక్షణకు నిరంతరం పోరాడాలి

-అర్హులైన ప్రతి జర్నలిస్టుకు ఇండ్ల స్థలాలు దక్కే వరకు అండగా ఉంటాం

-సమాజ శ్రేయస్సులో జర్నలిస్టుల విధులు బాధ్యతలు అత్యంత కీలకమైనవి

-యాజమాన్యాల తీరు మారాలి శ్రమకు తగ్గ ప్రతిఫలం అందించాలి

-నిష్పక్షపాత వైఖరితోనే జర్నలిజం విలువలు కాపాడబడతాయి

-జర్నలిస్టుల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపాలి

-వృత్తిపరమైన సవాళ్లను ఎదుర్కొంటూ జర్నలిస్టులు సాహసోపేతంగా పనిచేస్తున్నారు

-క్షేత్రస్థాయిలో పనిచేసే విలేకరుల భద్రతకు పెద్దపీట వేయాలి

-ఐక్యతతోనే జర్నలిస్టుల హక్కుల సాధన సాధ్యమవుతుంది

-ప్రజాస్వామ్య పరిరక్షణలో జర్నలిస్టులు ఫోర్త్ ఎస్టేట్‌గా తమ పాత్రను సమర్థవంతంగా పోషించాలి

-సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు

**భద్రాద్రి కొత్తగూడెం,మే24 (నేషనలిస్ట్ వాయిస్):**



జర్నలిస్టుల హక్కుల రక్షణకు వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాడాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా తృతీయ మహాసభ ఆదివారం జిల్లా కేంద్రంలోని కొత్తగూడెం క్లబ్బులో ఘనంగా జరిగింది. ఈ మహాసభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సమాజ శ్రేయస్సులో జర్నలిస్టుల విధులు బాధ్యతలు అత్యంత కీలకమైనవని ఆయన కొని యాడారు. ప్రజాస్వామ్య పరిరక్షణలో ఫోర్త్ ఎస్టేట్‌గా జర్నలిస్టులు పోషిస్తున్న పాత్ర అమోఘమైనదని క్షేత్రస్థాయిలో అనేక సవాళ్లను ఇబ్బందులను ఎదు ర్కొంటూ సాహసో పేతంగా విధులు నిర్వహి స్తున్నారని అభినం దించారు. అయితే ప్రస్తుత తరుణంలో కొన్ని మీడియా యాజమాన్యాల తీరు మారాల్సిన అవసరం ఉందని రాత్రింబవళ్లు శ్రమించే జర్నలిస్టులకు వారి శ్రమకు తగ్గ ప్రతిఫలం వేతనాలు అందించాలని డిమాండ్ చేశారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, కొత్తగూడెం కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్ మాట్లాడుతూ జర్నలిస్టుల సుదీ ర్ఘకాల సమస్య అయిన ఇండ్ల స్థలాల అంశంపై ప్రసం గించారు. అర్హులైన ప్రతి ఒక్క జర్నలిస్టుకు ఇండ్ల స్థలాలు దక్కే వరకు తాను వ్యక్తిగతంగా పార్టీ పరంగా పూర్తి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపి హెల్త్ కార్డు ఇండ్ల స్థలాల మంజూరు ప్రక్రియను వేగ వంతం చేయాలన్నారు. సమాజంలో నిష్పక్షపాత వైఖరితో వార్తలు రాసిన ప్పుడే జర్నలిజం విలువలు కాపాడ బడతాయని వృత్తిపరమైన బాధ్య తను విస్మరించవద్దని సూచించారు. జర్నలి స్టులందరూ ఐక్యతతో ముందుకు సాగాలని అప్పుడే హక్కుల సాధన సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. జర్నలిస్టుల సంక్షే మానికి వారి కుటుంబాల భద్రతకు ఎల్లప్పుడూ తన సహకారం ఉంటుందని కూనంనేని సాంబశివరావు హామీ ఇచ్చారు. ఈ కార్య క్రమంలో యూనియన్ ప్రతి నిధులు సభ్యులు జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్, బీఆర్‌ఎస్ చీకటి ఒప్పందాలు

కాళేశ్వరం సీబీఐ విచారణ ఓ ప్రహసనం.

ధాన్యం, మొక్కజొన్న రైతులపై కక్షగట్టిన కాంగ్రెస్ సర్కార్.

రూ.10 లక్షల కోట్ల కేంద్ర నిధులపై కాంగ్రెస్ పచ్చి అబద్ధాలు.

నాడు ఉగ్రవాదానికి కాంగ్రెస్ బుజ్జగింపులు.

నేడు 'ఆపరేషన్ సింధూర్'తో మోదీ ఉక్కుపాదం.

ఖమ్మం గడ్డపై కాషాయ జెండా ఎగరేయండి.

కేంద్ర బలంతో జిల్లాను నంబర్ వన్ చేస్తాం.

ఖమ్మంలో మీడియా సమావేశంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు నరపురాజు రామచంద్ర రావు.

**ఖమ్మం, బ్యూరో (నేషనలిస్ట్ వాయిస్) మే 24.**

రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్, గత పదేళ్ల పాటు పాలించిన బీఆర్ఎస్ పార్టీలు రెండు ఒకటేనని, తెలంగాణ సమాజాన్ని వంతులవారీగా కొల్ల గొడుతున్న దొంగల ముఠాలుగా మారాయని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు నరపురాజు రామచంద్రరావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఆదివారం ఖమ్మం నగరంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు నెల్లూరు కోటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన మీడియా సమావేశంలో ఆయన పాల్గొని సుదీర్ఘంగా ప్రసంగించారు. గత పదేళ్ల పాటు బీఆర్ఎస్ పార్టీ రాష్ట్రాన్ని నిలువునా దోచుకుంటే, ఈ రెండు సంవత్సరాల కాలంలో కాంగ్రెస్ పార్టీ ఆ లోటును భర్తీ చేస్తూ ప్రజా ధనాన్ని ఇష్టారాజ్యంగా కొల్లగొడుతోందని ఆయన మండిపడ్డారు. రాష్ట్రంలో జరిగిన అతిపెద్ద అవినీతి కుంభకోణం కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆడుతున్న సీబీఐ నాటకాలను ప్రజలు గమనిస్తున్నారని ఆయన హెచ్చరించారు. పూర్తి స్థాయిలో, అన్ని విభాగాలపై సమగ్ర విచారణకు ఆదేశించాల్సిన రాష్ట్ర ప్రభుత్వం, కేవలం కొన్ని చిన్నపాటి సాంకేతిక విషయాలను మాత్రమే సీబీఐకి అప్పగించి అసలు దోషులను, బీఆర్ఎస్ పెద్దలను రక్షించే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య ఉన్న చీకటి ఒప్పందాలకు ఈ కాళేశ్వరం సీబీఐ విచారణ తూతూమంత్రంగా సాగడమే అతిపెద్ద నిదర్శనమని రామచంద్రరావు కుండబద్దలు కొట్టారు. రాజ్యాంగాన్ని అపహాస్యం చేస్తూ, ప్రజాస్వామ్య బద్ధంగా ప్రశ్నించే వారిపై అక్రమ కేసులు బనాయిస్తూ గొంతు నొక్కాలని చూస్తున్న కాంగ్రెస్ పాలకులకు త్వరలోనే ప్రజలు తగిన బుద్ధి చెబుతారని ఆయన స్పష్టం చేశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిధిలోని వ్యవసాయ రంగం, రైతాంగం ఎదుర్కొంటున్న ప్రస్తుత సంక్షోభంపై రామచంద్రరావు అత్యంత ఆవేదన వ్యక్తం చేస్తూ, పాలకుల నిర్లక్ష్య వైఖరిని కడిగిపారేశారు. ముఖ్యంగా జిల్లాలో ధాన్యం (వరి), మొక్కజొన్న పండించిన అన్నదాతల పరిస్థితి అత్యంత దయనీయంగా, కన్నీరు పెట్టించే విధంగా తయారైందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు సకాలంలో తెరవకపోవడం, తెరిచిన చోట కనీస వసతులు కల్పించకపోవడం వల్ల రైతులు రోడ్లపైనే, ఐకేపీ కేంద్రాల వద్ద రాత్రి పగలు అనక వారాల తరబడి పడిగాపులు కాయాల్సి వస్తోందని మండిపడ్డారు. తేమ శాతం పేరుతో, తాలు పేరుతో క్వింటాళ్లకు కిలోల కొద్దీ అక్రమ తరుగు తీస్తూ మిల్లు యజమానులు, ఐకేపీ కేంద్రాల నిర్వాహకులు రైతులను నిలువునా దోచుకుంటున్నా అధికారులు, పాలకులు కంటి నిండా నిద్రపోతున్నారని విమర్శించారు. మొక్కజొన్న రైతులకు కనీస మద్దతు ధర దక్కడం లేదని, దళారుల చేతుల్లో అన్నదాతలు చిక్కి విలవిల లాడుతున్నా ప్రభుత్వం కనీస జోక్యం చేసుకోవడం లేదని దుయ్యబట్టారు. సాగునీటి ప్రాజెక్టుల నిర్వహణను గాలికొదిలేయడం వల్లే ఆయిల్ పామ్, వరి, పత్తి పంటలు ఎండిపోయే పరిస్థితి వచ్చిందని ఆరోపించారు. తక్షణమే స్పందించి పూర్తి స్థాయిలో రుణమాఫీ ప్రక్రియను పూర్తి చేయాలని, కొనుగోలు కేంద్రాల ద్వారా ప్రతి గింజనూ మద్దతు ధరతో సేకరించి రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బీజేపీ ఆధ్వర్యంలో రైతులను ఏకం చేసి రాష్ట్రవ్యాప్త ఆందోళనలకు దిగుతామని హెచ్చరించారు. కేంద్రం నుంచి రాష్ట్ర అభివృద్ధి కోసం లక్షల కోట్ల రూపాయల నిధులు నిరంతరం వస్తున్నా, కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం కేంద్రం ఏమీ ఇవ్వలేదంటూ పచ్చి అబద్ధాలు ప్రచారం చేస్తోందని రామచంద్రరావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి నరేంద్ర మోదీ నాయకత్వంలోని బీజేపీ ప్రభుత్వమే అండగా నిలుస్తోందని కచ్చితమైన గణాంకాలతో సహా ఆయన వివరించారు. గడిచిన పదేళ్ల కాలంలో కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు వివిధ రూపాల్లో సుమారు రూ.10 లక్షల కోట్ల నిధులను మంజూరు చేసిందని స్పష్టం చేశారు. ఇందులో పన్నుల వాటా కింద రూ.2.3 లక్షల కోట్లు, వివిధ కేంద్ర పథకాల కింద నేరుగా రూ.6.2 లక్షల కోట్లు రాష్ట్రానికి అందించామని లెక్కలతో సహా వివరించారు. ముఖ్యంగా మౌలిక సదుపాయాల రంగంలో భాగ్యనగరం చుట్టూ నిర్మించనున్న ప్రతిష్టాత్మక రీజనల్ రింగ్ రోడ్డు (ఆర్ఆర్ఆర్) కోసం రూ.26,000 కోట్లు, కొత్త రైల్వే లైన్లు మరియు రైల్వే స్టేషన్ల ఆధునికీకరణ కోసం ఏకంగా రూ.31,221 కోట్లు కేంద్రం వెచ్చించిందని తెలిపారు. జాతీయ రహదారుల నిర్మాణం, ఖమ్మం-దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ జాతీయ రహదారి నిర్మాణం, మున్సిపాలిటీల్లో మౌలిక వసతుల కల్పన అంతా కేంద్ర నిధులతోనే జరుగుతుంటే, రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ఆ నిధులను తమ సొంత ఖాతాలో వేసుకుంటూ, తమ అసమర్థతను కప్పిపుచ్చుకునేందుకు కేంద్రంపై నిందలు వేస్తోందని ఆయన దుయ్యబట్టారు.

జాతీయ భద్రత, ఉగ్రవాద నిర్మూలన విషయంలో గత కాంగ్రెస్ ప్రభుత్వానికి, ప్రస్తుత బీజేపీ ప్రభుత్వానికి ఉన్న వ్యత్యాసాన్ని రామచంద్రరావు ఈ సందర్భంగా సుదీర్ఘంగా వివరించారు. గతంలో కేంద్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం పాకిస్థాన్‌తో చేతులు కలిపి ఉగ్రవాదులను పరోక్షంగా ప్రేరేపించిందని, వారి బుజ్జగింపు ఓటు బ్యాంకు రాజకీయాల వల్ల దేశ భద్రత తీవ్ర ప్రమాదంలో పడిందని ఆయన విమర్శించారు. కానీ, ప్రధాని నరేంద్ర మోదీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఉగ్రవాదంపై ఉక్కుపాదం మోపారని, జమ్మూకాశ్మీర్‌లోని పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని ఉగ్రవాద శిబిరాలను 'ఆపరేషన్ సింధూర్' వంటి సంచలన సర్జికల్ స్ట్రైక్స్ ద్వారా సమూలంగా తుడిచిపెట్టేశారని ఆయన గర్వంగా చెప్పారు. మోదీ పాలనలో దేశ సరిహద్దులు సురక్షితంగా ఉన్నాయని, అంతర్జాతీయ వేదికపై భారతదేశం విశ్వగురు స్థానానికి ఎదుగుతోందని ఆయన కొనియాడారు. రాజ్యాంగం విషయంలో కాంగ్రెస్ చేసిన మోసాలను ఎండగడుతూ, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగాన్ని నిజమైన అర్థంలో శిరసావహిస్తూ, రాజ్యాంగ స్ఫూర్తిని అత్యున్నతంగా కాపాడుకుంటూ వస్తోంది కేవలం బీజేపీ మాత్రమేనని స్పష్టం చేశారు. రాబోయే కాలంలో తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వస్తే డబుల్ ఇంజిన్ సర్కార్‌తో అన్ని రకాల అభివృద్ధి కార్యక్రమాలు పరుగులు పెడతాయని రామచంద్రరావు హామీ ఇచ్చారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలు బీజేపీకి ఒక్కసారి అవకాశం ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఖమ్మం గడ్డపై కాషాయ జెండా ఎగరేస్తే, కేంద్రం నుంచి ప్రత్యేకంగా వేల కోట్ల రూపాయల నిధులను తీసుకువచ్చి, జిల్లా రూపురేఖలు మారుస్తామని, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు, వ్యవసాయ రంగానికి పెద్ద పీట వేస్తామని ఆయన భరోసా ఇచ్చారు. ఈ మీడియా సమావేశంలో జిల్లా ప్రబరి, ఇన్చార్జి మహిపాల్ రెడ్డి, బిజెపి రాష్ట్ర కోశాధికారి దేవకీ వాసుదేవరావు, రాష్ట్ర నాయకులు తాండ్ర వినోద్ రావు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీ గల్లా సత్య నారాయణ, గోంగూర వెంకటేశ్వర్లు, సారగుల అమరనాథ్, వాకధాని పుల్లారావు, సన్నీ ఉదయ ప్రతాప్,నంబూరి రామ లింగేశ్వర రావు, రుద్ర ప్రదీప్, మందడపు సుబ్బారావు, ఖమ్మం కార్పొరేటర్ దొంగల సత్యనారాయణ, సీనియర్ నాయకులు గంట్యాల విద్యా సాగర్, నున్న రవికుమార్, శీలం పాపారావు, జిల్లా ప్రధాన కార్యదర్శి నాయుడు రాఘవరావు నల్లగట్టు ప్రవీణ్ కుమార్ పమ్మీ అనిత, రజిని రెడ్డి , వీరవెల్లి రాజేష్, రవి గౌడ్, సురేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.








# ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలి

## రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి





**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మే 24 (నేషనలిస్ట్ వాయిస్):**

రైతు సంక్షేమంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం చేపట్టిన ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి తెలిపారు. ఆదివారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, పౌర సరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, ఖమ్మం జిల్లా నుండి రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, వివిధ ప్రాంతాల నుండి రాష్ట్ర మంత్రులు జూపల్లి కృష్ణారావు, అడ్లూరి లక్ష్మణ్, పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరరావు, ఇతర అధికారులతో కలిసి ఇతర మంత్రులు, అన్ని జిల్లాల కలెక్టర్లు, అధికారులు, పార్లమెంట్ సభ్యులు, శాసనమండలి సభ్యులు, శాసన సభ్యులతో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా 141 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం సాగు జరిగిందని, ఇందులో 75 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు లక్ష్యంగా కనీస మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 8 వేల 575 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి ఇప్పటి వరకు 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి, 8 వేల 749 కోట్ల రూపాయల కనీసం మద్దతు ధరను విడుదల చేయడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 21 కోట్ల గోనె సంచులను క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంచడం జరిగిందని, కొనుగోలు కేంద్రాలలో వేచి ఉన్న 8 లక్షల 50 వేల మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని యుద్ధ ప్రాతిపదికన కొనుగోలు చేపట్టాలని తెలిపారు. మే చివరికల్లా కొనుగోలు ప్రక్రియను పూర్తి చేయాలని, సరిహద్దు జిల్లాలలో చెక్ పోస్టులను ఏర్పాటు చేసి బయట రాష్ట్రాల నుంచి వరి ధాన్యము, జొన్నలు, మొక్కజొన్నలు రాకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని తెలిపారు. తాలు, తరుగు విషయంలో రైస్ మిల్లర్లు, దళారులు రైతులను మోసం చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు త్వరగా టాబ్ లో నమోదు చేసి రైతులకు నగదు చెల్లింపు త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, రైతులకు ఎలాంటి నష్టం రాకుండా చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. వరి ధాన్యం కొనుగోలు విషయంలో తప్పుడు వార్తలను ఖండించాలని, ప్రతికూల వార్తలపై అధికారులు వెంటనే స్పందించాలని, రికార్డు స్థాయిలో కొనుగోలు చేసిన విషయాలను ప్రచారం చేయాలని తెలిపారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ, వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలని, సరిపడా హమాలీల సంఖ్యను పెంపొందించుకోవాలని తెలిపారు. గతంలో రైతులు వరి ధాన్యం కొనుగోలు నగదు చెల్లింపు విషయంలో నెలల తరబడి వేచి ఉండవలసి వచ్చేదని, ఇప్పుడు వెంటనే చెల్లింపులు చేయడం జరుగుతుందని తెలిపారు. పట్టణాల అభివృద్ధిలో భాగంగా వాయు కాలుష్య నివారణకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఇందులో భాగంగా వ్యవసాయ వ్యర్థాల కాల్చివేసే రైతులకు వాయు కాలుష్య నివారణపై అవగాహన కల్పించాలని తెలిపారు. అనంతరం రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క), రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి అనితా రామచంద్రన్, పంచాయతీరాజ్– గ్రామీణ అభివృద్ధి శాఖ ప్రధాన కార్యదర్శి దాన కిషోర్ లతో కలిసి 99 రోజుల ప్రజా పాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా మే 25 నుంచి 30వ తేదీ వరకు నిర్వహించనున్న మహిళా సంక్షేమ వారంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇందులో భాగంగా గ్రామ, మండల స్థాయిలో ఇందిరా మహిళా శక్తి భవనాలు, అంగన్వాడీ కేంద్రాల శంకుస్థాపన, మహిళల భద్రత, పోష్ చట్టంపై అవగాహన కల్పించడం, సోలార్ పవర్ ప్లాంట్ల స్థాపన, మహిళ మండల సమాఖ్య ప్రత్యేక సాధారణ కార్యవర్గ సమావేశాల నిర్వహణ, ఉల్లాస్ కార్యక్రమం, అమ్మ మాట – అంగన్వాడి బాట కార్యక్రమాల నిర్వహణ తదితర అంశాలపై కార్యక్రమాలు నిర్వహించవలసి ఉంటుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఆదేశాల ప్రకారం జిల్లాలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి నిబంధనల ప్రకారం ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని, అకాల వర్షాల కారణంగా ధాన్యం దెబ్బ తినకుండా జిల్లాలో గుర్తించిన గోదాములు, కేటాయించిన ప్రకారం రైస్ మిల్లులకు ధాన్యం తరలించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా స్థాయి అధికారుల సమన్వయంతో ప్రతిరోజు వరి ధాన్యం ప్రక్రియ పురోగతిపై పర్యవేక్షించడం జరుగుతుందని, వేగవంతానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు సౌకర్యాలు కల్పించడంతో పాటు సీఎంఆర్ ప్రక్రియ పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా కార్యక్రమాలను అధికారుల సమన్వయంతో సమర్థవంతంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి బ్రహ్మారావు, జిల్లా మేనేజర్ శ్రీకళ, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జడ్.పి.హెచ్.యస్ పాఠశాల చేగుంట 2007-2008 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**చేగుంట మే 24(నేషనలిస్ట్ వాయిస్ రిపోర్టర్)**

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చేగుంట లో 2007– 2008 సంవత్సరంలో పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం వడియారంలోని ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు. 18 ఏళ్ల తర్వాత ఒకరినొకరు కలుసుకోవడం ఆనందంగా ఉందని ఆ విద్యార్థులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు బాలకృష్ణ, గర్దాస్.మనోహర్ రావు, చల్లా.లక్ష్మణ్ మరియు వల్లాల.రాజేశ్వరి పాల్గొనగా, పూర్వ విద్యార్థులు వారి పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు.








# రైతులు ఆందోళన చెందవద్దు

రైతులు ఆందోళన చెందవద్దు

## ప్రతి గింజనూ కొనుగోలు చేస్తాం!!

## అదనపు కలెక్టర్ రెవెన్యూ వినోద్ కుమార్!!

**(నేషనలిస్ట్ వాయిస్) వనపర్తి జిల్లా ప్రతినిధి**

అకాల వర్షం కారణంగా తడిసిన ధాన్యం విషయంలో నిబంధనల ప్రకారం రైతులకు నష్టం కలగకుండా చూడాలని సంబంధిత అధికారులకు అదనపు కలెక్టర్ రెవెన్యూ వినోద్ కుమార్ ఆదేశించారు. శనివారం కురిసిన అకాల వర్షం కారణంగా వనపర్తి మండలంలోని పలు వరి కొనుగోలు కేంద్రాలు ప్రభావితమైన నేపథ్యంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఆదివారం వనపర్తి మండల పరిధిలోని కడుకుంట్ల, పెద్దగూడెం గ్రామాల్లోని వరి కొనుగోలు కేంద్రాలను స్వయంగా సందర్శించి, క్షేత్రస్థాయి పరిశీలన జరిపారు. కొనుగోలు కేంద్రాల్లో వర్షపు నీరు చేరి తడిసిపోయిన ధాన్యం కుప్పలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వర్షం కారణంగా రైతులకు ఎలాంటి నష్టం జరగకుండా అధికారులు తక్షణ రక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యం మరింత తడవకుండా తగినన్ని టార్పాలిన్ కవర్లను అందుబాటులో ఉంచాలన్నారు. వర్ష సూచన ఉన్నందున కొనుగోలు ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని, తడిసిన ధాన్యం విషయంలో నిబంధనల ప్రకారం రైతులకు నష్టం కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ రైతులతో మాట్లాడి వారికి ధైర్యం చెప్పారు.



# వరి ధాన్యాన్ని నిబంధనల ప్రకారం నిల్వ చేయాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మే 24 (నేషనలిస్ట్ వాయిస్):**

రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల వద్ద నుండి కొనుగోలు చేస్తున్న ధాన్యాన్ని కేటాయించిన ప్రకారం గోదాములు, రైస్ మిల్లులలో నిబంధనల ప్రకారం నిల్వ చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. ఆదివారం జిల్లాలోని జైపూర్ మండలం ముదిగుంటలో గల బిఎస్ వై రైస్ మిల్, ఇందారంలో గల వరలక్ష్మి రైస్ మిల్, బాలాజీ రైస్ మిల్, సుముఖ రైస్ మిల్ గోదాం, కుందారం లోని అన్నపూర్ణ రైస్ మిల్ లను ఆర్ఐ తిరుపతి తో కలిసి సందర్శించి ధాన్యం ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధర చెల్లించి రైతుల వద్ద నుండి నిబంధనల ప్రకారం నాణ్యమైన ధాన్యం కొనుగోలు చేస్తుందని తెలిపారు. కొనుగోలు కేంద్రాల నుండి కొనుగోలు చేసిన ధాన్యాన్ని కేటాయించిన ప్రకారంగా రైస్ మిల్లులకు, గోదాములకు తరలించాలని తెలిపారు. గోదాములకు తరలించిన ధాన్యం దిగుమతిలో ఆలస్యం లేకుండా వేగంగా పూర్తి చేయాలని, అవసరం మేరకు హమాలీల సంఖ్యను పెంపొందించుకోవాలని తెలిపారు. లారీలు వేచి ఉండకుండా తిరిగి పంపించాలని తెలిపారు. రైస్ మిల్లర్లకు నిర్దేశించిన లక్ష్యాలను త్వరగా పూర్తి చేసే విధంగా కృషి చేయాలని తెలిపారు. సిఎంఆర్ లక్ష్యాలను వేగంగా పూర్తి చేసేలా రైస్ మిల్లుల యజమానులు అధికారుల సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. హాజీపూర్ మండల కేంద్రంలోని గాయత్రి రైస్ మిల్ ను జిల్లా పౌర సారఫరాల అధికారి బ్రహ్మారావు, జిల్లా మేనేజర్ శ్రీకళ లతో కలిసి సందర్శించి ధాన్యం ప్రక్రియను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.



లక్షెట్టిపేట మండలంలో గల శ్రీరామ రైస్ మిల్, శ్రీరామచంద్ర రైస్ మిల్, శివ సాయి రైస్ మిల్, శ్రీ శివరామకృష్ణ రైస్ మిల్ లను జిల్లా పౌరసరఫరాల అధికారి, జిల్లా మేనేజర్, మండల తహశీల్దార్ దిలీప్ కుమార్ లతో కలిసి సందర్శించి ధాన్యం ప్రక్రియను పరిశీలించారు. అనంతరం దండేపల్లి మండలంలోని శ్రీ వెంకటేశ్వర రైస్ మిల్, రాధాకృష్ణ రైస్ మిల్, రామ్ లక్ష్మణ్ రైస్ మిల్, జయలక్ష్మి రైస్ మిల్ లను జిల్లా పౌరసరఫరాల అధికారి, జిల్లా మేనేజర్, మండలం పరిషత్ అభివృద్ధి అధికారి ప్రసాద్ లతో కలిసి సందర్శించి ధాన్యం ప్రక్రియను పరిశీలించారు. లక్ష్మీనరసింహ గోదామును సందర్శించి ధాన్యం తరలింపు, నిల్వ లకు సంబంధించి అందుబాటులో ఉన్న అవకాశాలను పరిశీలించారు. కొనుగోలు కేంద్రాల నుండి నిబంధనల ప్రకారం కొనుగోలు చేసిన ధాన్యాన్ని గుర్తించిన గోదాములకు, రైస్ మిల్లులకు కేటాయించిన ప్రకారం తరలించడం జరుగుతుందని తెలిపారు. ఈ నేపథ్యంలో ధాన్యం రవాణాకు అవసరమైన లారీలను అందుబాటులో ఉంచడం జరుగుతుందని, రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వనపర్తి లో గాలివానకు విరిగిపడిన చెట్లు!!

## దేవరపాగ వెంకటేష్ ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ మెంబర్

**(నేషనలిస్ట్ వాయిస్) వనపర్తి జిల్లా ప్రతినిధి**

వనపర్తి మున్సిపాలిటీ పరిధిలో నిన్న సాయంత్రం కురిసిన గాలివానలకు ఉరుములు మెరుపులతో భారీ వర్షం రావడంతో ఎస్సీ కాలనీ 21వ వార్డు లో ఇండ్ల మధ్యలో ఉండే భారీ చెట్లు విరిగిపడి ద్యారపోగు చిన్న గట్టయ్య ఇంటిపై పడింది ఇట్టి విషయాన్ని ద్యారపోగు పెద్దగట్టయ్య కుమారుడు మోహన్ స్థానికంగా ఉండే వనపర్తి జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ ద్యారపోగు వెంకటేష్ కి సమాచారం ఇవ్వగా వారు అక్కడ చేరుకొని విరిగిపడిన భారీ చెట్టును ఆగిపోయిన అండర్ డ్రైనేజీని కాలువను పరిశీలించి వారు వెంటనే స్పందించి మున్సిపల్ కమిషనర్ కి సమాచారం.





# రాజస్థాన్ దెబ్బకు కేకేఆర్ ఔట్.. ఢిల్లీతో మ్యాచ్ నామమాత్రం

ముంబైపై రాజస్థాన్ రాయల్స్ విజయం... ప్లేఆఫ్స్ చేరిన నాలుగో జట్టుగా ఖరారుదీంతో కేకేఆర్ ప్లేఆఫ్స్ ఆశలు గల్లంతు కోల్‌కతా, ఢిల్లీ మధ్య చివరి లీగ్ మ్యాచ్ నామమాత్రంటాస్ గెలిచి ఫీల్డింగ్ ఎంచుకున్న కేకేఆర్గెలుపుతో సీజన్‌ను ముగించాలని చూస్తున్న ఇరు జట్లుఐపీఎల్ 2026 సీజన్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్ (కేకేఆర్) ప్లేఆఫ్స్ ఆశలు గల్లంతయ్యాయి. ముంబై ఇండియన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్ విజయం సాధించి, నాలుగో జట్టుగా ప్లేఆఫ్స్‌కు అర్హత సాధించింది. దీంతో ఆదివారం ఈడెన్ గార్డెన్స్‌లో కోల్‌కతా, ఢిల్లీ క్యాపిటల్స్ (డీసీ) మధ్య జరగనున్న చివరి లీగ్ మ్యాచ్ పూర్తిగా నామమాత్రంగా మారిపోయింది. ఈ అప్రాధాన్య మ్యాచ్‌లో కేకేఆర్ కెప్టెన్ అజింక్యా రహానే టాస్ గెలిచి ముందుగా ఫీల్డింగ్ ఎంచుకున్నాడు. వాస్తవానికి ప్లేఆఫ్స్ చేరాలంటే, ఈ మ్యాచ్‌లో ఢిల్లీపై భారీ తేడాతో గెలవడంతో పాటు, ముంబై చేతిలో రాజస్థాన్ ఓడిపోవాలి. అయితే, రాజస్థాన్ గెలవడంతో కేకేఆర్ అవకాశాలు పూర్తిగా మూసుకుపోయాయి. అటు, పంజాబ్ కింగ్స్ ఆశలు కూడా ఆవిరైపోయాయి. పంజాబ్ జట్టు కూడా సమీకరణాలు అనుకూలిస్తాయని ఎన్నో ఆశలు పెట్టుకుంది. అయితే, రాజస్థాన్ గెలుపుతో పంజాబ్ తీవ్ర నిరాశకు గురైంది. టాస్ గెలిచిన అనంతరం రహానే మాట్లాడుతూ.. రాజస్థాన్ మ్యాచ్ ఫలితంతో సంబంధం లేకుండా తాము గెలవడానికే ఆడతామని చెప్పాడు. “ఈ సీజన్‌లో మేము పుంజుకున్న తీరు పట్ల గర్వంగా ఉంది. ఈ మ్యాచ్‌లోనూ గెలిచి టోర్నీని ముగించాలనుకుంటున్నాం“ అని అన్నాడు. ఢిల్లీ కెప్టెన్ అక్షర్ పటేల్ మాట్లాడుతూ.. తాము కూడా టాస్ గెలిస్తే బౌలింగ్ ఎంచుకునేవాళ్లమని తెలిపాడు. ఈ సీజన్‌లో కీలక సమయాల్లో క్యాచ్‌లు జారవిడిచి మూల్యం చెల్లించుకున్నామని, చేసిన తప్పుల నుంచి పాఠాలు నేర్చుకుని ముందుకు సాగుతామని వ్యాఖ్యానించాడు. ఢిల్లీ జట్టులోకి కుల్దీప్ యాదవ్, అకిబ్ నబీ తిరిగి రాగా, కేకేఆర్ ఎలాంటి మార్పులు లేకుండా బరిలోకి దిగింది. ప్లేఆఫ్స్ అవకాశాలు లేనప్పటికీ, ఇరు జట్లు గెలుపుతో సీజన్‌ను ముగించాలని లక్ష్యంగా పెట్టుకున్నాయి.

# ముంబైని ఓడించి ప్లేఫ్స్‌లోకి రాజస్థాన్... ఎలిమినేటర్ లో సన్‌రైజర్స్ తో ఢీ

ముంబై ఇండియన్స్‌ను 30 పరుగుల తేడాతో ఓడించి ప్లే ఆఫ్స్‌కు చేరిన రాజస్థాన్ఈ విజయంతో పంజాబ్, కోల్‌కతా ప్లే ఆఫ్స్ ఆశలకు గండిఎలిమినేటర్ మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో రాజస్థాన్ రాయల్స్ ఢీసూర్యకుమార్ యాదవ్ (60) పోరాటం వృథా, 9వ స్థానంతో సీజన్‌ను ముగించిన ముంబైఆల్ రౌండర్ ప్రదర్శనతో ఆకట్టుకున్న జోఫ్రా ఆర్చర్ఐపీఎల్ 2026 సీజన్‌లో ప్లే ఆఫ్స్ రేసులో ఉన్న చివరి బెర్తును రాజస్థాన్ రాయల్స్ కైవసం చేసుకుంది. ముంబైలోని వాంఖడే స్టేడియంలో ఆదివారం జరిగిన అత్యంత కీలకమైన మ్యాచ్‌లో ముంబై ఇండియన్స్‌పై 30 పరుగుల తేడాతో విజయం సాధించి, ప్లే ఆఫ్స్‌కు అర్హత సాధించింది. ఈ గెలుపుతో రాజస్థాన్ తమ స్థానాన్ని పదిలం చేసుకోవడమే కాకుండా, పంజాబ్ కింగ్స్, కోల్‌కతా నైట్ రైడర్స్ జట్ల ఆశలపై నీళ్లు చల్లింది. ఇక చండీగఢ్‌లో మే 27న జరిగే ఎలిమినేటర్ మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్.. సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో తలపడనుంది. నేటి మ్యాచ్‌లో టాస్ గెలిచిన ముంబై ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్ పాండ్యా ఫీల్డింగ్ ఎంచుకున్నాడు. మొదట బ్యాటింగ్ చేసిన రాజస్థాన్ రాయల్స్, నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 205 పరుగుల భారీ స్కోరును నమోదు చేసింది. బ్యాటర్లందరూ సమష్టిగా రాణించడంతో రాజస్థాన్ ఈ స్కోరును సాధించగలిగింది. ధ్రువ్ జురెల్ (38), దాసున్ శనక (29) కీలక ఇన్నింగ్స్‌లు ఆడగా, చివర్లో జోఫ్రా ఆర్చర్ (15 బంతుల్లో 32), రవీంద్ర జడేజా (11 బంతుల్లో 19 నాటౌట్) మెరుపు వేగంతో పరుగులు సాధించి జట్టు స్కోరును 200 దాటించారు. 206 పరుగుల భారీ లక్ష్య ఛేదనలో ముంబై ఇండియన్స్‌కు ఆరంభంలోనే గట్టి ఎదురుదెబ్బ తగిలింది. జోఫ్రా ఆర్చర్ అద్భుత బౌలింగ్‌తో రోహిత్ శర్మను డకౌట్‌గా పెవిలియన్ పంపాడు. ఆ తర్వాత నమన్ ధిర్ (6), రియాన్ రికెల్టన్ (12), తిలక్ వర్మ (3) కూడా స్వల్ప స్కోర్లకే వెనుదిరిగారు. ఈ దశలో క్రీజులోకి వచ్చిన సూర్యకుమార్ యాదవ్ (42 బంతుల్లో 60) అద్భుతమైన అర్ధశతకంతో ఒంటరి పోరాటం చేశాడు. అతనికి విల్ జాక్స్ (33), కెప్టెన్ హార్దిక్ పాండ్యా (34) నుంచి మంచి సహకారం లభించడంతో ముంబై శిబిరంలో ఆశలు చిగురించాయి. ఒక దశలో మ్యాచ్ ఉత్కంఠగా మారింది. అయితే, కీలక సమయంలో రాజస్థాన్ బౌలర్లు మళ్లీ పట్టు సాధించారు. ప్రమాదకరంగా మారుతున్న హార్దిక్ పాండ్యాను జోఫ్రా ఆర్చర్ అవుట్ చేయగా, ఆ తర్వాత ఓవర్లోనే నాంద్రే బర్గర్.. క్రీజులో పాతుకుపోయిన సూర్యకుమార్‌ను పెవిలియన్ పంపాడు. ఈ రెండు వికెట్లతో ముంబై ఓటమి ఖాయమైంది. చివరకు ముంబై 20 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 175 పరుగులు మాత్రమే చేయగలిగింది. ఈ ఓటమితో ముంబై ఇండియన్స్ ఈ సీజన్‌ను 9వ స్థానంతో నిరాశగా ముగించింది.

# రాజస్థాన్ భవితవ్యం తేలే మ్యాచ్.. టాస్ గెలిచిన ముంబై ఇండియన్స్

ఐపీఎల్ లో నేడు రాజస్థాన్ రాయల్స్ వర్సెస్ ముంబై ఇండియన్స్‌టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్న హార్దిక్ పాండ్యాఈ మ్యాచ్ లో రాజస్థాన్ గెలిస్తే ప్లేఆఫ్స్ లోకి ఎంట్రీ రాజస్థాన్ ఓడితో పంజాబ్ కింగ్స్ కు ప్రయోజనంఇప్పటికే టోర్నీ నుంచి నిష్క్రమించిన ముంబై ఇండియన్స్‌ఐపీఎల్ 2026లో మరో కీలక సమరానికి రంగం సిద్ధమైంది. ప్లేఆఫ్స్ రేసులో నిలిచేందుకు తప్పక గెలవాల్సిన మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్ జట్టు ముంబై ఇండియన్స్ తో తలపడుతోంది. ముంబైలోని వాంఖడే స్టేడియంలో జరుగుతున్న ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన ముంబై కెప్టెన్ హార్దిక్ పాండ్య ఫీల్డింగ్ ఎంచుకున్నాడు. దీంతో రాజస్థాన్ రాయల్స్ ముందుగా బ్యాటింగ్ చేయనుంది. టాస్ గెలిచిన అనంతరం హార్దిక్ పాండ్య మాట్లాడుతూ.. “మేం ముందుగా బౌలింగ్ చేస్తాం. ఈ పిచ్ చాలా బాగుంది, సాయంత్రానికి బ్యాటింగ్‌కు మరింత అనుకూలంగా మారుతుంది. ఈ సీజన్ మాకు కఠినంగా సాగినా, విజయంతో ముగించాలనుకుంటున్నాం“ అని చెప్పాడు. విశ్రాంతిలో భాగంగా జస్‌ప్రీత్ బుమ్రా ఈ మ్యాచ్ ఆడటం లేదని, అతని స్థానంలో శార్దూల్ ఠాకూర్ జట్టులోకి వచ్చాడని తెలిపాడు. రాజస్థాన్ కెప్టెన్ రియాన్ పరాగ్ మాట్లాడుతూ.. “మేం కూడా బౌలింగే ఎంచుకునేవాళ్లం. ఈ మ్యాచ్ గెలిస్తే నేరుగా ప్లేఆఫ్స్‌కు అర్హత సాధిస్తాం, ఇతర మ్యాచ్‌ల ఫలితాలతో సంబంధం ఉండదు. అందుకే గెలుపే లక్ష్యంగా బరిలోకి దిగుతున్నాం“ అని ధీమా వ్యక్తం చేశాడు. జట్టులో మూడు మార్పులు చేసినట్లు, తనతో పాటు నాంద్రే బర్గర్, రవీంద్ర జడేజా తిరిగి జట్టులోకి వచ్చినట్లు తెలిపాడు.న్న పంజాబ్ కింగ్స్ విజయం సాధించడంతో రాజస్థాన్ రాయల్స్‌పై తీవ్ర ఒత్తిడి పెరిగింది. ప్లేఆఫ్స్‌లో నాలుగో బెర్తు దక్కించుకోవాలంటే ఈ మ్యాచ్‌లో రాజస్థాన్ తప్పనిసరిగా గెలవాలి. మరోవైపు, ఇప్పటికే టోర్నీ నుంచి నిష్క్రమించిన ముంబై ఇండియన్స్.. తమ చివరి మ్యాచ్‌లో గెలిచి గౌరవంగా సీజన్‌ను ముగించాలని భావిస్తోంది.

**రెండు జట్ల వివరాలు:**

ముంబై ఇండియన్స్ ర్యాన్ రికెల్టన్(వికెట్ కీపర్), నమన్ ధీర్, సూర్యకుమార్ యాదవ్, తిలక్ వర్మ, హార్దిక్ పాండ్య(కెప్టెన్), విల్ జాక్స్, కార్బిన్ బాష్, దీపక్ చాహర్, శార్దూల్ ఠాకూర్, ఏఎం ఘజన్‌ఫర్, రఘు శర్మ.రాజస్థాన్ రాయల్స్ యశస్వి జైస్వాల్, వైభవ్ సూర్యవంశీ, ధ్రువ్ జురెల్(వికెట్ కీపర్), రియాన్ పరాగ్(కెప్టెన్), డొనోవన్ ఫెరీరా, శుభమ్ దూబే, దాసున్ శనక, జోఫ్రా ఆర్చర్, నంద్రే బర్గర్, యశ్ రాజ్ పుంజా, బ్రిజేష్ శర్మ.ముంబై ఇండియన్స్ ఇంపాక్ట్ సబ్స్‌రోహిత్ శర్మ, మయాంక్ రావత్, రాబిన్ మింజ్, క్రిష్ భగత్, ట్రెంట్ బౌల్ట్.రాజస్థాన్ రాయల్స్ ఇంపాక్ట్ సబ్స్‌రవీంద్ర జడేజా, సుశాంత్ మిశ్రా, అమన్ రావ్ పెరాల, రవి బిష్ణోయ్, తుషార్ దేశ్‌పాండే.







# టీ20 క్రికెట్లో చరిత్ర సృష్టించిన రువాండా బ్యాటర్




టీ20 అంతర్జాతీయ క్రికెట్‌లో రువాండా బ్యాటర్ హంజా ఖాన్ సంచలనం65 బంతుల్లో 164 పరుగులతో రెండో అత్యధిక వ్యక్తిగత స్కోరు నమోదుహంజా ఇన్నింగ్స్‌లో 9 ఫోర్లు, 15 సిక్సర్లురువాండా 288 పరుగులు చేయగా, ఐవరీ కోస్ట్ 17 పరుగులకే ఆలౌట్271 పరుగుల భారీ తేడాతో రువాండా చారిత్రాత్మక విజయంటీ20 అంతర్జాతీయ క్రికెట్‌లో రువాండా ఆటగాడు హంజా ఖాన్ సరికొత్త చరిత్ర సృష్టించాడు. ఐవరీ కోస్ట్‌తో జరిగిన మ్యాచ్‌లో కేవలం 65 బంతుల్లో అజేయంగా 164 పరుగులు చేసి రికార్డుల మోత మోగించాడు. ఈ అద్భుత ఇన్నింగ్స్‌తో పురుషుల టీ20 ఫార్మాట్‌లో రెండో అత్యధిక వ్యక్తిగత స్కోరు నమోదు చేసి, చరిత్ర పుటల్లోకి ఎక్కాడు. ఆదివారం నాడు ఐసీసీ పురుషుల టీ20 ప్రపంచకప్ ఆఫ్రికా సబ్-రీజనల్ క్వాలిఫయర్‌లో ఈ అద్భుతం చోటుచేసుకుంది.

హంజా ఖాన్ తన విధ్వంసకర ఇన్నింగ్స్‌లో 9 ఫోర్లు, 15 భారీ సిక్సర్లు బాదాడు. అతని స్ట్రైక్ రేట్ 252.30గా నమోదైంది. ఈ ఇన్నింగ్స్‌తో అతను 2019లో ఐర్లాండ్‌పై ఆఫ్ఘనిస్థాన్ ఆటగాడు హజ్రతుల్లా జజాయ్ చేసిన 162 పరుగుల రికార్డును అధిగమించాడు. ప్రస్తుతం ఈ జాబితాలో ఆస్ట్రేలియా ఆటగాడు ఆరోన్ ఫించ్ నెంబర్ వన్ గా ఉన్నాడు. 2018లో జింబాబ్వేపై ఆరోన్ ఫించ్ 172 పరుగులతో రికార్డు సృష్టించాడు. ఇప్పుడు ఫించ్ తర్వాత రెండో స్థానంలో హంజా ఖాన్ నిలిచాడు. హంజా ఖాన్ అద్భుత బ్యాటింగ్‌తో రువాండా జట్టు 20 ఓవర్లలో 2 వికెట్ల నష్టానికి 288 పరుగుల భారీ స్కోరు సాధించింది. ఇది టీ20 చరిత్రలో ఏడో అత్యధిక జట్టు స్కోరు కావడం విశేషం. అనంతరం లక్ష్య ఛేదనకు దిగిన ఐవరీ కోస్ట్ జట్టు, రువాండా బౌలర్ల ధాటికి కేవలం 17 పరుగులకే కుప్పకూలింది. ఇది టీ20ల్లో ఐదో అత్యల్ప స్కోరు. దీంతో రువాండా జట్టు 271 పరుగుల భారీ తేడాతో చారిత్రాత్మక విజయం సాధించింది. టీ20 ఫార్మాట్‌లో పరుగుల పరంగా ఇది మూడో అతిపెద్ద విజయం. ఈ ఒక్క మ్యాచ్‌తో రువాండా క్రికెట్‌తో పాటు హంజా ఖాన్ పేరు కూడా ప్రపంచవ్యాప్తంగా ప్రాచుర్యం పొందింది.

# తలో చేయి వేసిన రాజస్థాన్ బ్యాటర్లు.. ముంబై ముందు భారీ లక్ష్యం

ముంబై ఇండియన్స్‌తో మ్యాచ్‌లో రాజస్థాన్ భారీ స్కోరుసమష్టి ప్రదర్శనతో 20 ఓవర్లలో 205 పరుగులుఏ ఒక్క బ్యాటర్ హాఫ్ సెంచరీ చేయకపోయినా 200 దాటిన స్కోరుధ్రువ్ జురెల్ (38), జోఫ్రా ఆర్చర్ (32) కీలక ఇన్నింగ్స్‌లుముంబై ముందు 206 పరుగుల విజయ లక్ష్యంఐపీఎల్ 2026లో భాగంగా ముంబై ఇండియన్స్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్ బ్యాటర్లు సమిష్టిగా రాణించారు. వాంఖడే స్టేడియం వేదికగా టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన రాజస్థాన్, ఏ ఒక్కరూ భారీ ఇన్నింగ్స్ ఆడకపోయినా వచ్చిన వారంతా తలోచేయి వేయడంతో నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 205 పరుగుల భారీ స్కోరు చేసింది. రాజస్థాన్ ఇన్నింగ్స్‌లో ఏ ఒక్క బ్యాటర్ కూడా హాఫ్ సెంచరీ నమోదు చేయలేదు. అయినా పరుగుల వేగం మాత్రం ఎక్కడా తగ్గలేదు. ఓపెనర్ యశస్వి జైస్వాల్ (17 బంతుల్లో 27) మూడు సిక్సర్లతో మెరుపు ఆరంభాన్నిచ్చాడు. ఆ తర్వాత వచ్చిన బ్యాటర్లలో వికెట్ కీపర్ ధ్రువ్ జురెల్ (26 బంతుల్లో 38) టాప్ స్కోరర్‌గా నిలిచాడు. చివర్లో దసున్ షనక (15 బంతుల్లో 29), జోఫ్రా ఆర్చర్ (15 బంతుల్లో 32) విధ్వంసకర ఇన్నింగ్స్‌లతో స్కోరు బోర్డును పరుగులు పెట్టించారు. వీరిద్దరూ తమ ఇన్నింగ్స్‌లో మూడు సిక్సర్ల చొప్పున బాదారు. రవీంద్ర జడేజా (19 నాటౌట్), నంద్రే బర్గర్ (10 నాటౌట్) ఆఖరి ఓవర్లలో దూకుడుగా ఆడటంతో రాజస్థాన్ 200 పరుగుల మార్కును దాటింది. ముంబై బౌలర్లు క్రమం తప్పకుండా వికెట్లు తీసినప్పటికీ పరుగులను కట్టడి చేయడంలో విఫలమయ్యారు. శార్దూల్ ఠాకూర్, దీపక్ చాహర్ చెరో రెండు వికెట్లు పడగొట్టినా భారీగా పరుగులు సమర్పించుకున్నారు. ఈ మ్యాచ్‌లో గెలవాలంటే ముంబై ఇండియన్స్ 206 పరుగులు చేయాల్సి ఉంది.

PRINTED AND PUBLISHED by VASISTA PRINTERS 18-97, 306, 3RD FLOOR, RAJINIGANDHA COMPLEX, KAMALA NAGAR, CHAITANYAPURI, SAROORNAGAR, RANGAREDDY, TELANGANA - 500060., RNI No :TGTEL/25/A4284 EDITOR KOMMU SRINIVAS, Contact - 9666023180 & 8096660656